http://www.agnidharanews.com

# అగ్నిధార

ఆదివారం 23 నవంబర్ 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## ఇది మంచి పరిణామం

- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయటం మంచి పరిణామం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- వైరా నియోజకవర్గ కేంద్రంలో రూ.200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్
- రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 200 శాతం చార్జీలు పెంచింది తమ ప్రభుత్వమే

ఖమ్మం


వైరాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయటం మంచి పరిణామమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం నాడు వైరా నియోజకవర్గ కేంద్రంలో రూ.200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్, వైరా నియోజకవర్గంలో రూ. 21 కోట్ల వ్యయంతో నిర్మించబోయే 7 సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 200 శాతం చార్జీలు పెంచింది తమ ప్రభుత్వమే అని - మిగతా3లో

# పంచాయతీ ఎన్నికలకు లైన్ క్లియర్

## రిజర్వేషన్లపై జీవో విడుదల

- గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వ జీవో
- 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు ఖరారు
- రొటేషన్ పద్ధతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లు
- 100 శాతం ఎస్టీ జనాభా ఉన్న గ్రామాల్లో అన్ని స్థానాలు వారికే

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. సర్పంచ్‌లు, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల విధివిధానాలను ఖరారు చేస్తూ కీలకమైన జీవోను విడుదల చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఉండేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లను రొటేషన్ పద్ధతిలో అమలు చేయనున్నారు. ఈ పద్ధతి ద్వారా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని అధికారులకు సూచించింది. ఈ జీవోలో గిరిజన గ్రామాలకు సంబంధించి ఒక ప్రత్యేక నిబంధనను చేర్చింది. వంద శాతం ఎస్టీ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలు అన్నీ ఎస్టీలకే రిజర్వ్ చేయబడతాయని స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులతో పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఘట్టం పూర్తికావడంతో త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి.







## ప్రపంచ అభివృద్ధికి కొత్త దారి!

- జీ20 వేదికగా ప్రధాని మోదీ 4 కీలక ప్రతిపాదనలు..
- జీ20 సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగం
- సాంప్రదాయ విజ్ఞానం కోసం 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపోజిటరీ' ఏర్పాటుకు సూచన
- ఆఫ్రికాలో 10 లక్షల మంది శిక్షకుల తయారీకి ప్రత్యేక కార్యక్రమం
- డ్రగ్స్-టెర్రర్ నెట్‌వర్క్‌పై ఉమ్మడి పోరుకు ప్రపంచ దేశాలకు పిలుపు
- ఆరోగ్య అత్యవసర సేవల కోసం గ్లోబల్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటుకు ప్రతిపాదన



## రంగంలోకి ఖర్గే

- మంత్రి పదవులపై సిద్ధూ, డికే వర్గాల మొండి పట్టు..
- సిద్ధూ క్యాబినెట్‌లో బెర్తులపై రెండు వర్గాల మధ్య సయోధ్య కుదరడం లేదు.
- క్యాబినెట్ బెర్తుల విషయంలో కన్ఫ్యూజన్‌కు తెరదించేందుకు అధిష్ఠానం జోక్యం చేసుకోవాలి

# ఓవర్ లోడ్‌పై నిఘా!

- లైసెన్స్, ఓవర్ లోడ్.. తనిఖీలు ముమ్మరం చేయండి: మంత్రి పొన్నం
- ఓవర్ లోడ్‌తో వెళుతూ రెండోసారి దొరికితే వాహనం సీజ్..
- తెలంగాణలో నిబంధనలను కఠినతరం చేసిన రవాణా శాఖ
- రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా పలు నిర్ణయాలు
- పది రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా వాహన తనిఖీలు
- మూడు రాష్ట్రస్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు




హైదరాబాద్

తెలంగాణలో రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి, మరణాల రేటును నివారించే విధంగా అధికారులు పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు మరింత ముమ్మరంగా తనిఖీలు చేయాలన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు ఓవర్ లోడ్ వల్లే అధికంగా జరుగుతుండటంతో దాని మీద అధికారులు ఎక్కువగా దృష్టి సారించాలన్నారు. రవాణా శాఖ ఉన్నత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. 'ఇటీవల రవాణా శాఖలో 33 జిల్లా స్థాయి బృందాలు, మూడు రాష్ట్రస్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసింది. ఇందులో డీటీసీ, ఆర్టీఏ ఇతర అధికారులు నిరంతరం తనిఖీలు చేపడుతున్నారు. ఏ బృందం ఎక్కడ తనిఖీలు చేపడుతుంది అనే దానిపై ముందస్తు - మిగతా3లో



## విద్యా వ్యవస్థలో 'మార్పు' తేవాలన్నదే సంకల్పం

- కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో 'అగ్రగామి'గా తెలంగాణ
- యువతకు స్కిల్లింగ్, రీ- స్కిల్లింగ్, అప్ - స్కిల్లింగ్ పై ఫోకస్
- జేఎన్టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్' లో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్

విద్యా వ్యవస్థలో సమూల మార్పు తేవాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నేటి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్కిల్లింగ్, రీ- స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్‌పై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. - మిగతా3లో



## సామ్రాట్ చౌదరికి కీలక హోంశాఖ

- నితీశ్ కుమార్‌ను పక్కకు తప్పిస్తున్నారంటున్న విపక్షాలు
- సామ్రాట్ చౌదరికి హోంశాఖ అప్పగింతను స్వాగతించిన జేడీయూ నేతలు
- ముఖ్యమంత్రిని, జేడీయూను అణిచివేసేందుకేనంటున్న విపక్షాలు
- రాష్ట్రాన్ని బీజేపీ నియంత్రణలోకి తీసుకుందంటున్న కాంగ్రెస్, ఆర్జేడీ

# ప్రపంచ అభివృద్ధికి కొత్త దారి!




దక్షిణాఫ్రికాలోని జొహాన్నెస్‌బర్గ్‌లో శనివారం ప్రారంభమైన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించారు. ప్రారంభ సెషన్‌లో ప్రసంగించిన ఆయన.. ప్రపంచ అభివృద్ధి ప్రమాణాలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. సమ్మిళిత, సుస్థిర వృద్ధి లక్ష్యంగా పలు కీలకమైన, వినూత్నమైన నాలుగు కార్యక్రమాలను ప్రతిపాదిం చారు. ఆఫ్రికా ఖండం తొలిసారిగా జీ20 సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న తరుణంలో, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇవ్వడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు. 'సమ్మిళిత, సుస్థిర ఆర్థిక వృద్ధి' అనే అంశంపై జరిగిన ఈ సెషన్‌లో మోదీ మాట్లాడుతూ, భారతదేశపు ప్రాచీన నాగరికతా విలువలు, ముఖ్యంగా ఏకాత్మ మానవతావాదం ప్రపంచానికి ఒక మార్గాన్ని చూపగలవని అన్నారు. అనంతరం తన ప్రసంగంలోని ముఖ్యాంశాలను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.

**నాలుగు ప్రతిపాదనలు ఇవే...!**

ప్రపంచ అభివృద్ధికి సంబంధించి నాలుగు వినూత్నమైన ప్రతిపాదనలను ఆయన ప్రపంచ దేశాల ముందు ఉంచారు. ప్రపంచ అభివృద్ధి పారామీటర్లను పునఃసమీక్షించి, సమ్మిళిత, సుస్థిర వృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఇదేనని మోదీ పిలుపునిచ్చారు. మొదటి ప్రతిపాదనగా, జీ20 ఆధ్వర్యంలో 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ'ని ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. పర్యావరణ అనుకూల, సాంస్కృతిక జీవన విధానాలను పరిరక్షించే సాంప్రదాయ విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇది ఉపయోగ పడుతుందని వివరించారు. దీనికి భారతీయ విజ్ఞాన వ్యవస్థ ప్రాతిపదికగా నిలుస్తుందని తెలిపారు. రెండో కీలక ప్రతిపాదనగా, ఆఫ్రికా అభివృద్ధికి 'జీ20-ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ఇనిషియేటివ్'ను ప్రధాని ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా రాబోయే దశాబ్దంలో ఆఫ్రికాలో 10 లక్షల మంది సర్టిఫైడ్ శిక్షకులను తయారు చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రపంచ పురోగతికి ఆఫ్రికా అభివృద్ధి చాలా కీలకమని ఆయన స్పష్టం చేశారు. అలాగే, డ్రగ్స్-టెర్రర్ సంబంధాలను ఎదుర్కోవడంపై మరో ముఖ్యమైన ప్రతిపాదన చేశారు. ఫెంటానిల్ వంటి ప్రమాదకరమైన సింథటిక్ డ్రగ్స్ వ్యాప్తిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, ఉగ్రవాదానికి నిధులు అంద కుండా చేయడానికి జీ20 దేశాలన్నీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. చివరగా, 'జీ20 గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్'ను ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో వేగంగా స్పందించేందుకు జీ20 దేశాల వైద్య నిపుణులతో ఈ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# సామ్రాట్ చౌదరికి కీలక హోంశాఖ...



బీహార్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ దాదాపు 20 ఏళ్లుగా తన ఆధీనంలో ఉంచుకున్న హోంశాఖను తొలిసారిగా ఉప ముఖ్యమంత్రి, బీజేపీ ఎమ్మెల్యే సామ్రాట్ చౌదరికి కేటాయించారు. ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. హోంశాఖను బీజేపీ నాయకుడికి అప్పగించడంపై ప్రతిపక్ష ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. నితీశ్ కుమార్ రెండు దశాబ్దాలలో మొదటిసారిగా ఈ కీలక శాఖను మరొకరికి అప్పగించడం గమనార్హం. హోంశాఖ బీజేపీ నాయకుడి చేతికి వెళ్లడంతో, కేంద్రంలోని బీజేపీ రాష్ట్ర వ్యవహారాలను మరింతగా నియంత్రిస్తుందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. సామ్రాట్ చౌదరికి హోంశాఖ అప్పగించడం సముచితమైన నిర్ణయమని, ఆయన సమర్థుడని జేడీయూ నేత, మంత్రి అశోక్ చౌదరి అన్నారు. ఆయన వివిధ మంత్రిత్వ శాఖలను సమన్వయం చేసుకుని ముందుకు సాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. నితీశ్ కుమార్ ఎంతో ఆలోచించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు.

**ముఖ్యమంత్రిని అణిచివేసేందుకే...**

ప్రతిపక్ష కూటమి మహాఘట్‌బంధన్‌లోని పార్టీలు మాత్రం ఈ నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. సామ్రాట్ చౌదరికి హోంశాఖ ఇవ్వడం వెనుక జేడీయూను బలహీనపరచడం, ముఖ్యమంత్రిని అణిచివేయడం బీజేపీ లక్ష్యమని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. సామ్రాట్ చౌదరికి కీలక శాఖను అప్పగించడమంటే నితీశ్ కుమార్‌ను క్రమంగా పక్కకు తప్పించడమేనని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఆర్జేడీ అధికార ప్రతినిధి మృత్యుంజయ్ తివారి మాట్లాడుతూ, బీజేపీ నితీశ్ కుమార్‌ను కేవలం ముఖ్యమంత్రి కుర్చీలో మాత్రమే కూర్చుండబెట్టిందని, వాస్తవానికి పాలనను వారే చేస్తున్నారని ఆరోపించారు. హోంశాఖను సామ్రాట్ చౌదరికి అప్పగించడం ద్వారా ఇది స్పష్టమైందని ఆయన అన్నారు. నితీశ్ కుమార్ స్థానం ఇప్పుడు ప్రమాదంలో ఉందని, ఆయన పార్టీ కూడా పతనం అంచున ఉందని ఆయన హెచ్చరించారు. నితీశ్ కుమార్‌ను ఆయన సొంత ప్రభుత్వంలోనే పక్కకు నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ అధికార ప్రతినిధు సురేంద్ర రాజ్‌పుత్ ఆరోపించారు. తాజా చర్యల ద్వారా బీజేపీ బీహార్ మంత్రివర్గాన్ని తన నియంత్రణలోకి తీసుకుందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, బీహార్‌లో బీజేపీ చేతికి హోంశాఖ రావడంతో ఉత్తరప్రదేశ్ తరహా పాలనను కొందరు ఆశిస్తున్నారు.

# వీడిన క్యాష్ వ్యాన్ దోపిడీ మిస్టరీ..
# ముగ్గురు అరెస్ట్, రూ.5.76 కోట్లు స్వాధీనం




**బెంగళూరు:** బ్యాంకు నుంచి డబ్బు తరలిస్తున్న క్యాష్ వ్యాన్ దోపిడీ మిస్టరీ వీడింది. దర్యాప్తు చేసిన పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. దోచుకున్న రూ.7.11 కోట్లలో రూ.5.76 కోట్లు రికవరీ చేశారు. (%దీవఅస్త్రుఖ్రీబతీబ ఝుంష్ట్ర-ఝుఅ ఎవఅర్%) కర్ణాటక రాజధాని బెంగళూరులో జరిగిన ఈ సంఘటన కలకలం రేపింది. నవంబర్ 18న మధ్యాహ్నం 12.48 గంటల సమయంలో ఒక బ్యాంకు బ్రాంచ్ నుంచి రూ.7.11 కోట్లు తరలిస్తున్న సీఎంఎస్ క్యాష్ వ్యాన్‌ను జయనగర్ డైరీ సర్కిల్ సమీపంలోని అశోక పిల్లర్ వద్ద కొందరు వ్యక్తులు అడ్డుకున్నారు. 'ప్రభుత్వ వాహనం' స్టిక్కర్ ఉన్న వాహనంలో వచ్చిన ఆ వ్యక్తులు ఆర్బీఐ అధికారులుగా నమ్మించారు. వ్యాన్ సిబ్బందిని గన్‌తో బెదిరించారు. డబ్బుకు సంబంధించిన పత్రాలను ధృవీకరించాల్సి ఉన్నదని పేర్కొన్నారు. సిబ్బందితోపాటు క్యాష్ బాక్సులను తమ వాహనంలోకి ఎక్కించారు. మార్గమధ్యలో వ్యాన్ సిబ్బందిని దించేసి రూ.7.11 కోట్ల డబ్బుతో పారిపోయారు. కాగా, బెంగళూరులో సంచలనం రేపిన ఈ సంఘటనపై దర్యాప్తు కోసం పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గోవాలో 30 మందికి పైగా అనుమానితులను విచారించారు. చివరకు సీఎంఎస్ సంస్థకు చెందిన వారే ఈ దోపిడీకి పాల్పడినట్లు దర్యాప్తులో పోలీసులు తెలుసుకున్నారు. ఆ కంపెనీ వాహనాల కదలికలకు బాధ్యత వహించే ఇన్‌ఛార్జ్, ఆ సంస్థ ఆపరేషన్స్ గురించి బాగా తెలిసిన మాజీ ఉద్యోగి, గ్రౌండ్ సపోర్ట్, ఇంటెలిజెన్స్ సమాచారం ఇచ్చిన గోవిందపుర పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్‌ను అరెస్ట్ చేశారు. సీఎంఎస్ సంస్థ లాజిస్టిక్స్ హ్యాండ్లర్లు, స్పాటర్లు, డబ్బు తరలింపుదారులతో సహా 6 నుంచి 8 మంది వ్యక్తులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు క్యాష్ వ్యాన్ దోపిడీ కోసం ఈ ముఠా మూడు నెలలుగా ప్లాన్ చేసి రెక్కీ నిర్వహించిందని బెంగళూరు పోలీస్ కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు. రూ.5.76 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అరెస్టైన ముగ్గురు నిందితులు బెంగళూరుకు చెందినవారని అన్నారు. ఇది తీవ్రమైన కేసు అని తెలిపారు. ఇలాంటిది మళ్ళీ జరుగకుండా ఉండేందుకు సీఎంఎస్ కంపెనీ అధిపతులను పిలిచినట్లు చెప్పారు. ఆర్బీఐ మార్గదర్శకాల ఉల్లంఘన, భద్రతా లోపాల గురించి వారితో చర్చించినట్లు వివరించారు. 60 గంటల్లో కేసు ఛేదించిన బెంగళూరు పోలీస్ బృందానికి రూ. 5 లక్షల నగదు బహుమతిని పోలీస్ కమిషనర్ అందజేశారు.

# మొన్న అలా! ఇవాళ ఇలా!!



సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తాను గవర్నరు, రాష్ట్రపతి విధుల్లో వేలు పెట్టేది లేదని పరోక్షంగానైనా స్పష్టంగానే తెలియబర్చింది. రాష్ట్రపతి రిఫరెన్స్ ద్వారా అడిగిన ప్రశ్నలకు ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్ తన అభిప్రాయాల్ని ఏకగ్రీవంగా వెలిబుచ్చింది. కొండొకచో కార్యనిర్వాహక వ్యవస్థ అధికారాన్నీ, వాదననూ బలపర్చింది. శాసన వ్యవస్థకు, కార్య నిర్వాహక వ్యవస్థకు నడుమ ఏర్పడగల వివాదానికి 'మీరూ మీరే చూసుకోండి గానీ నన్ను ఇన్వాల్వ్ చేయొద్దు' అన్న తరహాలో జవాబులిచ్చింది. ఈమధ్య గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వివాదాలు ఎక్కువవుతున్నాయి. కేంద్రంలో ఒక పార్టీ ప్రభుత్వం, రాష్ట్రంలో తస్మదీయ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇలాంటి వివాదాలు వస్తున్నాయి. రాష్ట్ర శాసన సభ ఆమోదించిన బిల్లు గవర్నర్ సంతకం పెడితేనే చట్టంగా మారుతుంది. ఆయన సంతకం పెట్టాలి, లేదా తిప్పి పంపాలి లేదా రాష్ట్రపతి అభిప్రాయాన్ని కోరుతూ పంపాలి. ఇలా ఏదో ఒక నిర్ణయం ఎప్పటిలోగా తీసుకోవాలన్నది రాజ్యాంగం చెప్పలేదు. అది ఆధారం చేసుకొని కొంతమంది గవర్నర్లు ఎటూ తేల్చకుండా తీవ్ర జాప్యం చేస్తున్నారు. దాని వల్ల ప్రజలెన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వం తాను చట్టాన్ని అందివ్వలేని స్థితిలో పడుతుంది. ఇలాంటి కేసుల్లో గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది ఏమంటే మరీ జాప్యం చేసిన బిల్లుల్ని ఆటోమేటిక్‌గా ఆమోదం పొందినట్లు అనుకోవాలని! అయితే ఇప్పుడు అదే సుప్రీం కోర్టు అలా ఆటోమేటిక్ ఆమోదం (డీమ్డ్ అస్సెంట్) అన్నది రాజ్యాంగ బద్ధం కాదంది. అలాగే రాష్ట్రపతి, గవర్నర్ నిర్ణయం తీసుకోవడంపై ఎలాంటి గడువూ లేదంది. పైగా వారి నిర్ణయాలు న్యాయ సమీక్షకు అతీతం అని కూడా అభిప్రాయ పడింది. అయితే బిల్లులపై జాప్యం చెయ్యడం అన్యాయమని తోస్తే వాటిపై కాల పరిమితి పెట్టే అవకాశం కోర్టు తీసుకుంటుందని చెప్పింది. స్థూలంగా రాష్ట్రపతి, గవర్నర్‌ల అధికారాల పట్ల, కేంద్రం వాదన పట్ల సానుకూల ధోరణితో ఉంది తీర్పు.

## రంగంలోకి ఖర్గే




కర్ణాటకలో సీఎం మార్పుపై గత కొన్నాళ్లుగా సాగిన ఉత్కంఠకు తాత్కాలికంగా తెరపడినప్పటికీ.. ఇప్పుడు మరో కొత్త వివాదం మొదలైంది. సిద్ధూ క్యాబినెట్‌లో బెర్తులపై రెండు వర్గాల మధ్య సయోధ్య కుదరడం లేదు. కీలకమైన బెర్తుల కోసం రెండు వర్గాలు మొండిపట్టుతో ఉన్నాయి. దాంతో కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రంగంలోకి దిగాల్సి వచ్చింది. సీఎం మార్పుపై ఉత్కంఠ వీడటంతో డీకే వర్గం ఎమ్మెల్యేలు అధిష్ఠానాన్ని కలువకుండా మీరు ఆపుతారా..? అన్న ప్రశ్నకు డీకే బదులిచ్చారు. తాను ఆపనని కరాఖండిగా చెప్పారు. అంతేగాక సీఎం సిద్ధరామయ్యకు గుడ్‌లక్ చెప్పారు. 'సిద్ధరామయ్య ఐదేళ్లు సీఎంగా కొనసాగాలి, గుడ్‌లక్' అని పేర్కొన్నారు. ఈ క్రమంలో సిద్ధరామయ్య పార్టీ చీఫ్ ఖర్గేకు లేఖ రాశారు. క్యాబినెట్ బెర్తుల విషయంలో కన్ఫ్యూజన్‌కు తెరదించేందుకు అధిష్ఠానం జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో ఖర్గే బెంగళూరుకు చేరుకుని సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు

## 'ఎస్ఐఆర్ కోసం ఇంకెంత మంది చావాలి'
## పోల్ అధికారిణి ఆత్మహత్యపై బెంగాల్ సీఎం



పశ్చిమబెంగాల్‌లో ఎన్నికల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పని ఒత్తిడిని తట్టుకోలేక మరో అధికారిణి ఆత్మహత్యకు పాల్పడటంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జి స్పందించారు. 'ఇంకెంత మంది ఎన్నికల అధికారులు చనిపోవాలి..' అని కేంద్ర ఎన్నికల సంఘాన్ని, ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నదియా జిల్లా శాస్త్రితలాలోని కృష్ణనగర్‌లో ఎస్ఐఆర్ పని ఒత్తిడిని తట్టుకోలేక రింకు తరఫ్‌దార్ అనే మహిళా అధికారిణి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ మేరకు రెండు పేజీల సూసైడ్ నోట్ కూడా రాశారు. గత బుధవారం కూడా ఇదే కారణంతో మరో మహిళా అధికారిణి కూడా ఆత్మహత్య చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సీఎం మమతాబెనర్జి స్పందించారు. ఒక పద్ధతి అనేది లేకుండా రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టడం అధికారులపై పనిభారం పెంచుతోందని మమతాబెనర్జి మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం తన ప్రయత్నాన్ని మానుకోకపోతే మరింత మంది అధికారులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. కేంద్రం వెంటనే తన నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

## దాదాపు రెండు దశాబ్దాల జ్ఞాపకం
## అసలా విమానం ఉన్నట్టే తెలియదు!




ఎయిరిండియాలో ఒక వింత సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒక పాత బోయింగ్ 737-200 కార్గో విమానాన్ని 13 ఏళ్లుగా అసలు అలాంటి ఒక విమానం ఉందన్న విషయాన్నే మర్చిపోయింది. గత వారమే దీన్ని విక్రయించింది. మరి గత దశాబ్దంన్నర కాలంగా పట్టించుకోకుండా వదిలేసిన విమానం గురించి ఎలా తెలిసింది? ఎలా విక్రయించింది? "పాత విమానాలను అలా వదిలేయడం అసాధారణం కానప్పటికీ,ఇటీవలి దాకా ఇలాంటి విమానం ఒకటి ఉందీ అనేది తెలియదు! కాలక్రమేణా, అది జ్ఞాపకంగా మిగిలిపోయింది. కోల్‌కతా విమానాశ్రయంలోని రిమోట్ పార్కింగ్ బేలో ఉన్న దీని గురించి చెప్పి, దానిని తీసివేయమని అడిగినప్పుడు మాత్రమే వెలుగులోకి వచ్చింది! నిజంగా అది మనదేనా ధృవీకరించిన తర్వాత, విక్రయించాం అని ఎయిరిఇండియా సీఈవో కాంప్‌బెల్ విల్సన్ సిబ్బందికి పంపిన సందేశంలో చెప్పారు. గత 13 ఏళ్ల కోల్‌కతా విమానాశ్రయంలోని రిమోట్ పార్కింగ్ బేలో అలా పడి ఉంది. గత 13 ఏళ్లకు పైగా దీని ఉనికిని మరచిపోయింది సంస్థ ప్రైవేటీకరణ తర్వాత దాదాపు మూడు సంవత్సరాల తర్వాత్థీ కార్గో విమానం బయటపడింది, అధికారులు టాటా గ్రూప్ కంపెనీని కోల్‌కతా విమానాశ్రయ ప్రాంగణం నుండి దానిని తీసివేయమని కోరారు. దీంతో ఈ విమానాన్ని సేల్ చేసింది ఎయిరిండియా. కాగా 2012లో తన కార్గో వ్యాపారాన్ని మూసివేసింది ఎయిరిండియా. గతంలో బోయింగ్ 737-200 కార్గో విమానాలను నిర్వహించింది. వ్యాపారాన్ని మూసి వేసిన నేపథ్యంలో ప్రస్తుతం కార్గో విమానాలను ఉపయోగించడం లేదు. విమాన ట్రాకింగ్ వెబ్‌సైట్ %జూశ్రీఖఅంజూశేవతీం.అవ్%లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం %ఖ-జు౨౨% 43.2 సంవత్సరాల కంటే పాతది మరియు సెప్టెంబర్ 1982లో ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు డెలివరీ చేయబడింది. ఈ విమానాన్ని ఫిబ్రవరి 1998 లో అలయన్స్ ఎయిర్ లీజుకు తీసుకుంది. జూలై 2007లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ సరుకు రవాణాకోసం దీన్ని ఉపయోగించారు. రెండు విమానయాన సంస్థల విలీనం తరువాత ఇది ఎయిరిండియాకు వచ్చింది.

# ఓవర్ లోడ్‌పై నిఘా!

-మొదటిపేజీ తరువాయి

సమాచారం లేకుండా ప్రతి రోజు ఉదయం 6 గంటలకి ఆయా బృందాలకు సమాచారం అందించి తనిఖీలు చేపట్టింది. గత 10 రోజుల వ్యవధిలో తనిఖీలు చేపట్టడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 4,748 కేసులు నమోదు చేశారు. మొత్తం 3,420 వాహనాలు సీజ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు మరింత తనిఖీలు ముమ్మరం చేయాలి. ప్రతి పది రోజులకు ఒకసారి ఎన్‌ఫోర్స్‌మెంట్ పై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఆదేశించారు.

ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు ఓవర్ లోడ్ వల్లే అధికంగా జరుగుతుండడంతో దాని మీద అధికారులు ఎక్కువగా దృష్టి సారించాలి. ఓవర్ లోడ్ అయిన వాహనాలు సీజ్ చేయడంతో పాటు, రెండోసారి ఓవర్ లోడ్ తో వాహనం పట్టుబడితే ఆ వాహనం పర్మిట్ రద్దు చేయడంతో పాటు, వాహనం నడుపుతున్న డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలి. అయితే ఓవర్ లోడ్ పై మైనింగ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైతే వాహనాల లోడింగ్ జరుగుతుందో అక్కడే నివారించేలా చర్యలు తీసుకోవాలి. హెవీ వెహికల్ డ్రైవర్‌కు లైసెన్సు రెన్యువల్ సమయంలో పునఃశ్చరణ తరగతులు ఏర్పాటు చేసేలా కార్యాచరణ తీసుకోవాలన్నారు. రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తున్నట్లు ప్రజల నుంచి సమాచారం వస్తే రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించాలని ఆదేశించారు. గత సంవత్సరం నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవం మంచి ఫలితాలు ఇచ్చిందని ఈ సారి జనవరిలో జరిగే రోడ్డు భద్రత మాసోత్సవాలపై ఇప్పటినుంచే కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందులో విద్యార్థులు, డ్రైవర్లు, కార్మికులు, పోలీసులు, అధికారులు భాగస్వామ్యం ఉండేలా ఇప్పటి నుండి అవగాహన కల్పించాలని తెలిపారు.

**ఓవర్ లోడ్‌తో వెళుతూ రెండోసారి దొరికితే వాహనం సీజ్..**

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా తెలంగాణ రవాణా శాఖ నిబంధనలను మరింత కఠినతరం చేసింది. ఇప్పటికే అమల్లో






ఉన్న పలు నిబంధనలను పకడ్బందీగా అమలు చేయడంతో పాటు కొన్ని కొత్త రూల్స్ ను అమలు చేయాలని నిర్ణయించింది. ముఖ్యంగా ఓవర్ లోడ్ తో వెళ్లే వాహనాల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే ఓవర్ లోడ్ తో వెళుతూ పట్టుబడిన వాహనాలకు మొదటిసారి భారీగా ఫైన్ విధించడం, రెండోసారి కూడా పట్టుబడితే అక్కడికక్కడే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు డ్రైవర్ లైసెన్స్ ను రద్దు చేయనున్నట్లు తెలిపింది. ఇటీవల వరుస ప్రమాదాలు, భారీగా ప్రాణనష్టం జరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

ఇటీవల 33 జిల్లాల స్థాయిలో బృందాలను, మూడు రాష్ట్ర స్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను రవాణా శాఖ ఏర్పాటు చేసింది. డీటీసీ, ఆర్టీఏ అధికారులతో వాహనాల తనిఖీలను పకడ్బందీగా నిర్వహించింది. తనిఖీలకు వెళ్లే బృందాలకు చివరి నిమిషంలో సమాచారం ఇవ్వడం ద్వారా అక్రమాలకు తావులేకుండా చర్యలు తీసుకుంది. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు ఆయా బృందాలకు సమాచారం అందించి 10 రోజులుగా తనిఖీలు నిర్వహించింది. ఇందులో రోడ్డు నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులను గుర్తించి ఆర్టీఏ అధికారులు 4,748 కేసులు నమోదు చేశారు. మొత్తం 3,420 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఓవర్ లోడ్ తో దూసుకువెళ్లే వాహనాల కారణంగానే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో వాటిపై దృష్టి సారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఓవర్ లోడ్ తో వెళ్లే వాహనాలను ఆపి భారీ మొత్తంలో జరిమానా విధించాలని సూచించారు. రెండోసారి ఓవర్ లోడ్ తో వాహనం పట్టుబడితే ఆ వాహనాన్ని సీజ్ చేసి పర్మిట్ ను రద్దు చేయాలని ఆదేశించారు. డ్రైవర్ లైసెన్స్ కూడా రద్దు చేసేలా అధికారులు చర్యలు తీసుకోనున్నారు.

# తగ్గిన భూముల ధరలు... కొనేందుకు 'నో' చెబుతున్న రియల్టర్లు

**నిజామాబాద్ :** కామారెడ్డి జిల్లాలో 'భూమ్' దందా ఒక్కసారిగా విలవిలా పడింది. ఏడాది క్రితం అత్యధిక ధరలతో అమ్ముడు పోయిన భూముల అమాంతంగా పడిపోవడంతో రియల్ వ్యాపారులు ఆర్థికంగా చతికిలబడ్డారు. మధ్యవర్తితంగా కొనుగోలు చేసిన భూములు అమ్ముడుపోకపోవడంతో తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఏడాది క్రితం కోట్ల లోపలికిన భూముల ధర ప్రస్తుతం 40 శాతానికి తగ్గిపోవడంతో అనుకోవాలంటే అసలుకే నష్టం వస్తుందన్న ఆందోళన కలుగుతోంది. వ్యవసాయ భూములే కాకుండా ప్లాట్ల ధరలు కూడా తగ్గుముఖం పట్టడంతో రియల్ వ్యాపారులు తమ దందాను మూసుకునే పరిస్థితి ఏర్పడింది. మరి కొందరు వ్యాపారులైతే వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో జోరుగా సాగిన భూమ్ దందాతో ఆర్థికంగా బాగా స్థిరపడ్డ వ్యాపారులు తాజా పరిస్థితులతో కూడబెట్టుకున్న సొమ్మును వదులు కునే దుస్థితి ఏర్పడింది. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భూముల ధరలు అమాంతంగా ఆకాశానంటాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూముల ధరలపై తీవ్ర ప్రభావం పడింది. ధరలు తగ్గుముఖం పట్టడంతో భూములు ప్లాట్లు అమ్ముకునేవారు ముందుకు రాకపోవడంతో రియల్ వ్యాపారానికి బ్రేక్ పడింది. కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు బాన్సువాడ ఎల్లారెడ్డి పిట్లం బీర్కూర్ మదనూర్ జుక్కల్ ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. ఎకరం భూమి కోటి రూపాయలకు పైగా ధర పలుకుతుంది. ప్లాట్ల ధరలైతే గజానికి పదివేల నుండి 25 వేల రూపాయల వరకు ధర పలుకుతుంది. రోడ్ సైడ్ ప్లాట్ లకు ధర ఊహించే విధంగా పెంచేస్తున్నారు. పట్టణాలు మండల కేంద్రాలు ది నదినాభివృద్ధి చెందడంతో స్థలం ధరలు కూడా అడ్డగోలుగా పెరుగుతూ వస్తున్నాయి. ఆర్థికంగా పరిపుష్టి ఉంటే తప్ప వ్యవసాయ భూములు, ప్లాట్లు కొనుగోలు చేసే పరిస్థితి లేదు. మరికొన్ని చోట్ల గతంలో ఉన్న ధరలు ప్రస్తుతం కనిపించడం లేదు. ఒక్కసారిగా భూముల ధరలు పడిపోవడంతో అక్కడి వాసులు జాగల నమ్ముకోవాలంటేనే వెనుకడుగు వేస్తున్నారు. పట్టణాల వైశాల్యం పెరుగుతుం డడం సమీప గ్రామాలను పట్టణంలో చేర్చడంతో జాగా ధర లక్షల నుండి కోట్లలోకి పెరిగి పోయింది. జిల్లాలో ఎల్లారెడ్డి బాన్సువాడ



మున్సిపాలిటీగా మారడంతో భూముల ధరలపై ప్రభావం పడింది. ఫలితంగా భూముల అమ్మకాలు కొనుగోలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. పదిమంది కలిసి రియల్ వ్యాపారంలో పెట్టుబడులు పెట్టేవారు. భూములను ప్లాట్లను కొనుగోలు చేసేటప్పుడు నామమాత్రంగా అడ్వాన్సులు చెల్లించి అట్టి వాటిని అధిక ధరలకు అమ్ముకొని సొమ్ము చేసుకునేవారు. వచ్చిన లాభాన్ని పదిమంది సమానంగా పంచుకునే పరిస్థితి ఉండేది. దీంతో రియల్ వ్యాపారం కొంతకాలం వరకు దండిగా నడిచింది. భూముల ధరలు ఆకాశాన్ని అంటడంతో విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న కొనుగోలు చేసేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో మిన్నకుండు పోవాల్సి వస్తుంది. రియల్ దందాకు అడ్డు కట్టబడడంతో వ్యాపారాన్ని మానుకొని పరిస్థితి నెలకొందని పలువురు రియల్ వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. పలుచోట్ల కొనుగోలు చేసిన భూములు ప్లాట్లు కూడా అమ్ముడుపోకపోవడంతో చేసిన అప్పులకు వడ్డీలు తడిసీమొపై రియల్ వ్యాపారులు ముఖం చాటిసి పరిస్థితి కూడా నెలకొంది. మరికొందరైతే ఈ దందాలో ఇరుక్కుపోయి అరసత్వంగా వచ్చిన భూముల జాగాలను కూడా అమ్ముకొని అప్పులు కట్టే పరిస్థితి కూడా దాపరించింది. రియల్ వ్యాపారం కుదరవడంతో రిజిస్ట్రేషన్లు సైతం తగు ముఖం పట్టాయి. భూముల కొనుగోలు అమ్మకాలు లేకపోవడంతో రియల్ వ్యాపారులతో సందడిగా కనిపించే రిజిస్ట్రేషన్ ఆఫీసులు వేలవేల బోతున్నాయి. రియల్ వ్యాపారం జోరుగా సాగే రోజుల్లో కార్యాలయాలు కిక్కిరిసి కనిపించేవి. రిజిస్ట్రేషన్‌ల కోసం క్రయవిక్రియ దారులు కార్యాలయాల ముందు పడిగాపులు కాచి స్థితి ఉండేది. ప్రస్తుతం భూము లు ధరల ప్రభావం పడడంతో సామాన్యులు కొనుగోలు చేసేందుకు జంకుతుండడంతో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు బిజీ తగ్గింది. జరుగుతున్న క్రయవిక్రయాలకు కొన్ని మాత్రమే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని చెబుతున్నారు. ఇంతకుముందు 50 కి పైగా రిజిస్ట్రేషన్లు జరిగేవని, పది రిజిస్ట్రేషన్లు జరగాలంటేనే కష్టంగా ఉన్నట్లు వాపోతున్నారు. డాక్యుమెంటరీ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు తో కలిపి భారీగానే సొమ్ము సమకూరేది. అత్యధికంగా రెవిన్యూ అందించే శాఖ కార్యకలాపాలు తగ్గుముఖం పట్టడంతో ప్రభుత్వానికి, భారీగానే గండి పడుతుంది.

## ఇంటర్ ఎగ్జామ్స్‌కు అంతా సిద్ధం

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు ఇకపై మరింత కట్టుదిట్టమైన నిఘా నీడలో ప్రాక్టికల్స్‌లో మాస్ కాపీయింగ్ లేకుండా జరగనున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు కఠిన చర్యలకు ఉపక్రమించింది. గత ఏడాది కూడా ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలను అమర్చి.. ఇంటర్ బోర్డులోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షిస్తూ పకడ్బందీగా పరీక్షలు నిర్వహించారు. అయితే ఈ సారి ఫ్లయింగ్ స్క్వాడ్ల బృందాలను పెద్దసంఖ్యలో రంగంలోకి దించనున్నారు. అటు సీసీ కెమెరాలు.. ఇటు ఫ్లయింగ్ స్క్వాడ్లు నిఘాలో 'కమాండ్ కంట్రోల్' పరిధిలోని కళాశాలల్లోనే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల్లో ప్రాక్టికల్స్ జరగనున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 2 నుంచి 21వ తేదీ వరకు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. ఈసారి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4 లక్షల మంది ఈ పరీక్షలకు హాజరవుతారు. గత ఏడాది సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో బోర్డు నుంచి ప్రాక్టికల్స్ పర్యవేక్షణ కోసం డిపార్ట్‌మెంటల్ అధికారులను నియమించలేదు. చివరి నిమిషంలో ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల అనేక ప్రైవేట్ కాలేజీల్లో సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేసుకోలేని పరిస్థితి దాపురించింది. ఈ సారి అన్ని పరీక్షా కేంద్రాల్లో పక్కాగా సీసీ కెమెరాలు అమర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. డిపార్ట్‌మెంటల్ అధికారులతో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను భారీ సంఖ్యలో ఏర్పాటు చేయనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఓ ప్రకటనలో తెలిపారు. కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు పాఠశాల విద్యాశాఖ పరిధిలో గురుకులాలు ఆయా శాఖల పరిధిలో ఉన్నాయి. దీంతో వాటిల్లో సీసీ కెమెరాలున్నటికీ.. అవి బోర్డు కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయలేదు. ఈ స్కూళ్ల పరిధిలో ఏదైనా అక్రమం జరిగినా చర్య తీసుకునే అధికారం బోర్డుకు లేదు. అందుకే ఈ సారి వాటిల్లో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలను ఇంటర్ బోర్డు తొలగించింది. దీంతో అక్కడి విద్యార్థులంతా ప్రాక్టికల పరీక్షలకు ప్రభుత్వ కాలేజీలకు రావాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీలు మాత్రం కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానమై ఉన్నందున వాటిల్లోనే ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు.

## ఇది మంచి పరిణామం

-మొదటిపేజీ తరువాయి


చెప్పుకొచ్చారు. బడుగు బలహీన వర్గాలకు ఉన్నత విద్య ద్వారానే వారు ఉన్నత స్థానానికి చేరుతారన్నారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ పార్టీ డ్వాక్రా మహిళలను మోసం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో రూ.590 కోట్లు వెచ్చించి నిరుపేదలకు రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యాన్ని అందించిన ఘనత తమ ప్రభుత్వానిదే అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఉన్న మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించింది తామే అన్నారు. తాను పుట్టిన ఈ నేలను తప్పనిసరిగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశానని తెలిపారు. గతంలో వైరా రిజర్వాయర్ రైతుల కోసం నీటిని వదిలే విషయంలో జైలుకి కూడా వెళ్లినట్లు గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం రైతులకు అంకితమని.. దోపిడీదారులకు, దొంగలకు కాదన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీసుకెళ్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## విద్యా వ్యవస్థలో 'మార్పు' తేవాలన్నదే సంకల్పం

-మొదటిపేజీ తరువాయి

కూకట్ పల్లిలోని జేఎన్టీయూ హెచ్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన 'జేఎన్టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్ – 2025'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్య మిస్తోందని వివరించారు. క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను అగ్రగామిగా నిలిపేలా 'ఎకో సిస్టం'ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 'ఏఐ'లో బెంచ్ మార్క్‌ను సెట్ చేసేలా అంతర్జాతీయ నిపుణుల భాగస్వామ్యంతో త్వరలోనే 'తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్'ను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలను మరిచిపోవద్దని, సమాజానికి తిరిగి ఇవ్వడం కృతజ్ఞతతో కూడిన బాధ్యత అని అన్నారు. మనం మన విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ప్రశ్నించే అవకాశాన్ని పొందగలమన్నారు. జేఎన్టీయూహెచ్ లో ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఫండింగ్, రీసెర్చ్ క్లస్టర్స్, ఇంటర్నేషనల్ మెంటార్ షిప్ నెట్ వర్క్, గ్లోబల్ అల్యూమ్ని కౌన్సిల్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని పూర్వ విద్యార్థులను కోరారు. ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. యువ ఇంజనీర్ల ఆలోచన విధానం మారాలని, ఉద్యోగార్థిగా కాకుండా పది మందికి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని మార్గనిర్దేశం చేశారు. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా ప్రాక్టికల్, ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డి, జేఎన్టీయూహెచ్ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వర రావు, రెక్టార్ డా.కె.విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎందుకు కుప్పకూలింది?



**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ ఎదుర్కొన్న ఓటమి? కేవలం పరాజయం కాదు. గత ఒక దశాబ్దంగా హైదరాబాద్‌లో పర్పుల్ రంగులో మెరుస్తూ వచ్చిన బీఆర్ఎస్‌కు ఇది పెద్ద రాజకీయ హెచ్చరిక. పార్టీ అంచనాలు, క్యాడర్ ఆశలు? ఏదీ నెరవేరలేదు. బీఆర్ఎస్ ఎందుకు గెల్చుకోలేకపోయింది? ఎక్కడ తప్పు జరిగింది? జూబ్లీహిల్స్ ఫలితం బీఆర్ఎస్‌కు పెద్ద జోల్ట్. పార్టీ పాకేజీ కూడా లేకుండా, ప్రణాళిక దూరంగా ఉండగా, కాంగ్రెస్ మాత్రం వ్యూహాత్మకంగా ముందుకు సాగింది. కానీ ఈ ఓటమి ఒక్క కారణంతో రాలేదు. అందులో దాగి ఉన్న ఎన్నో లోతైన రాజకీయ పొరపాట్లు? నాయకత్వానికి అసలు తలనొప్పిగా మారాయి. ప్రచారం మొత్తంలో కేసీఆర్ ఒక్క సభ కూడా చేయలేదు. క్యాడర్‌కు ఇది పెద్ద మైనస్. హరీష్ రావు దూరంగా ఉండాల్సి రావడం కూడా పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసింది. పార్టీ పదేళ్లపాటు అధికారంలో ఉండి ఇంత తేలికగా వ్యవహరించిందన్న విమర్శలు వచ్చాయి. ప్రచారం సమయంలో ఎక్కడికక్కడ గ్రూపులు, వేర్వేరు నేతలు వేరు వేరు కార్యక్రమాల్లో ... బీఆర్ఎస్ నేతల్లో ప్రచారం సమయంలో కనిపించాల్సిన జోష్ కనిపించలేదు. అంతర్గత అసమ్మతి బాగా బయటపడింది. కొంతమంది నాయకులు కాంగ్రెస్ అభ్యర్థికి సహకరించారని వచ్చిన ఆరోపణలు క్యాడర్‌ను మరింత నిరుత్సాహపరిచాయి. ఇది ఓటర్ల మైండ్‌సెట్‌లో నేరుగా ప్రభావం చూపింది. జూబ్లీహిల్స్‌లో ముస్లిం ఓటర్లు కీలకం... ఇది తెలియని విషయం ఏం కాదు. అయితే ప్రచారం చూస్తే ఆ వర్గానికి అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు, ప్రతినిధులు, గ్రౌండ్ యాక్టివిటీ ఏది కనబడలేదు. ఫలితం? ఆ వర్గం మొత్తం కాంగ్రెస్ వైపు మొగ్గు చూపింది. ఉపఎన్నికల్లో డోర్-టు-డోర్ ప్రచారం అత్యంత కీలకం. కానీ బీఆర్ఎస్‌కు అనేక ప్రాంతాల్లో బూత్ స్థాయి నాయకులు కనిపించలేదు. ప్రచారం ఈజీగా, నిర్లిప్తంగా సాగింది. కొన్ని కాలనీల్లో ప్రచారం కనిపించలేదన్న వాస్తవం? ఓటర్లను పార్టీ దూరం చేసింది. నియోజకవర్గ అభివృద్ధి గురించి చెప్పాల్సిన సమయంలో? బీఆర్ఎస్ పూర్తిగా హైడ్రా కూల్చివేతల ప్రాపగాండాపైనే నడిచింది. ఇది నేరుగా ప్రజలకు ఎలాంటి సమస్య కలిగించిందన్న అంశం మాత్రం బలంగా కన్విన్స్ చేయలేదు. కేటీఆర్ ప్రసంగాలు కూడా డెవలప్మెంట్ కంటే రేవంత్ రెడ్డి పై అటాక్ మోడ్‌లోనే ఎక్కువగా కనిపించాయి. గోపీనాథ్ మరణం మిస్టరీలా కాంగ్రెస్ ప్రాజెక్ట్ చేయడంలో విజయవంతమైంది. సునీతపై దాడి చివరి రోజులలో మరింత పెరిగింది. ఈ కాంట్రవర్సీలను కౌంటర్ చేయడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైంది. మహిళా ఓటర్లను ఇది బాగా ప్రభావితం చేసింది. కేటీఆర్ చివరి రెండు రోజుల వరకూ ప్రచారంలో యాక్టివ్‌గా కనిపించలేదు. ప్రచారం ఉన్నప్పుడు కూడా ఆయనలో కనిపించాల్సిన ఆత్మవిశ్వాసం, ధైర్యం? అవి పాక్షికంగా మాత్రమే కనిపించాయి. పార్టీని ఒంటరిగా మోసిన ఆయనపై ఈ ఓటమి ప్రభావం అత్యధికంగా పడే అవకాశం ఉంది. ఎన్నికల్లో డబ్బు పంపిణీ కీలక పాత్ర పోషిస్తుందని అందరికీ తెలిసిందే. కానీ జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ పంచిందా? పంచలేదా?... ఈ అనుమానం ప్రజల్లో బలంగా వినిపించింది. ఈ గందరగోళం? సానుభూతి ఓటు కూడా కాంగ్రెస్ వైపు వెళ్లేలా చేసింది. మొత్తం మీద ? ఇది ఒక్క ఉపఎన్నిక కాదు, బీఆర్ఎస్‌కు రెడ్ అలర్ట్. ఈ చిన్న ఎన్నిక? పెద్ద రాజకీయ సంకేతాలను ఇచ్చింది. పార్టీ బలం ఎక్కడ ఉంది? బలహీనత ఎక్కడ బయల్పడింది? ఏ నాయకులపై ప్రజలు నమ్మకం కోల్పోయారు? ఈ ప్రశ్నలకు సమాధానం అన్వేషించకపోతే? బీఆర్ఎస్‌కు రాబోయే రోజులు మరింత క్లిష్టమయ్యే అవకాశముంది. జూబ్లీహిల్స్ పరాజయం? బీఆర్ఎస్‌కు సైలెంట్‌గా అనిపించినా? రాజకీయంగా పెద్ద ప్రమాద సంకేతమని విశ్లేషకులు చెబుతున్నారు. పార్టీ వ్యూహం, నాయకత్వం, ప్రచార పద్ధతిపై సమగ్ర సమీక్ష అవసరం ఉందనే అభిప్రాయం బలపడుతోంది.

# సంపాదకీయం

## కశ్మీరీలపై నమ్మకం పోగొడతారా?


కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా... ఆసేతు శీతాచలం.. ఇవే భారతదేశం గురించి అభివర్ణించడానికి అలవాటుగా వాడే పదాలు. ఇందులో ఏదిలేకున్నా ఈ మహత్తర భారత ముఖచిత్రం అసంపూర్ణమవుతుంది. మూడు దఫాలుగా ఈ దేశాన్ని పాలిస్తున్న మోడీ సర్కారుకు మాత్రం ఈ రెండు ప్రాంతాలూ పంటి కింద రాయిలాగా తగులుతుంటాయి. ఏమంటే ఈ రెండు చోట్ల వారెప్పుడూ అధికారంలోకి రారు. పైగా కాశ్మీర్‌లో వేర్పాటువాదం చెలరేగిపోతున్నట్టు ప్రచారం చేసి మిగిలిన చోట్ల ఓట్లు పొందడానికి పాచికలు వేస్తారు. అక్కడ సాయుధ చర్యలు సంచలనమవుతాయి. అసలు కాశ్మీర్ స్వయం ప్రతిపత్తికి రాజ్యాంగం హామీ ఇచ్చిన 370వ అధికరణానికే ఎసరుపెట్టారు. రాష్ట్రాన్ని రెండు ముక్కలుగా చేసి కేంద్ర పాలితం చేశారు. అందుకే అక్కడి ప్రజలు వారిని ఓడించి నేషనల్ కాన్ఫరెన్స్‌ను గెలిపించారు. ఆర్టికల్ 370 రద్దు వల్ల తామేదో అద్భుత ఫలితాలు సాధించినట్టు ఊదరగొట్టినా తర్వాత పరిణామాలు ప్రతికూలంగానే వున్నాయని పహల్గాం దాడితో తేలిపోయింది. ఇటీవల ఎర్రకోట దగ్గర పేలుడు తర్వాత మరోసారి కాశ్మీర్ చర్చ పెరిగింది. ఉగ్రవాదులతో సంబంధం గలవారు కాశ్మీర్‌లో పట్టుపడటం ఇందుకు కారణంగా చూపుతున్నారుగానీ ఈ ధోరణి ముందు నుంచి వున్నదే. దీనివల్ల ఒక విధంగా కాశ్మీరీలపైనే నమ్మకం సన్నగిల్లే పరిస్థితి వచ్చిందని సాక్షాత్తూ దాని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లానే ఆవేదన చెందుతున్నారు. ఎవరో కొద్దిమంది చేసిన పనులకు మా ప్రజలందరినీ అనుమానిస్తారా? కేంద్రం, లెఫ్టినెంట్ గవర్నర్ యంత్రాంగం కలసి చేసే నిర్వాకాల వల్ల మా హోదాతో పాటు గౌరవం కూడా పోయింది. ఇప్పుడు కాశ్మీర్‌కు చెందిన డ్రైవర్లు కూడా ఢిల్లీ కింద రిజిస్టర్ చేసుకుంటున్నారు. నేను కూడా మా నెంబర్‌తో ప్రయాణించాలంటే సందేహించాల్సి వస్తున్నది అని ఆయన వాపోయారు. మాకు మళ్లీ పూర్తి హోదా వస్తుందని చెప్పారు%ొ%ఎప్పుడు అని ప్రశ్నించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వాక్కుల ప్రత్యేకత గురించి చెప్పనవసరం లేదు. సినిమాల్లో సన్నివేశాలనుబట్టి మారినట్టే ఆయన మాటలు కూడా వ్యూహాత్మకంగా మారుతుంటాయి. ఇప్పుడాయన చేగువేరా మాటలను వదలి సనాతన సినీ యోగ మార్గం పట్టారు. తన హోదాతో ఎన్‌డిఎ కు అనధికార రాయబారిగా రాజకీయ సేవ చేస్తున్నారు. తిరుమల శేషాచలం అడవుల్లోనే ఎర్రచందనం మరింత గట్టిగా వుండటానికి వెంకటేశ్వరస్వామి రక్తంతో తడవడమే కారణమని గతంలో ఎవరూ చెప్పని వనపురాణం తీసుకొచ్చారు. ఇప్పుడు పుట్టపర్తిలో ఆయన సత్యసాయిబాబా జన్మ సిద్ధాంతం కనిపెట్టారు. సాయిబాబా శతజయంతిని అధికారికంగా నిర్వహించడంపై చాలా విమర్శలు వచ్చాయి. మిగిలినవన్నీ వదలిపెట్టి ఆయన మంచినీటికి నిధులు ఇచ్చారనేది ఇప్పుడు ప్రధానమై కూర్చుంది. అయినా అభ్యంతరాలు కోర్టు కొట్టివేసింది గనక జరుపుతున్నారనుకుందాం. ఏకంగా ప్రధాని పాల్గొన్నారు. వారు వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎలాగూ వెళతారు కదా.. వెళ్లారు. మోడీ తనదైన శైలిలో సాయిబాబాను పొగిడేశారు. చంద్రబాబు సాయిబాబా దైవస్వరూపమని కీర్తించారు. ఈ దైవం బాగా వెనకబడిన ప్రాంతమైన పుట్టపర్తిలోనే పుట్టాలని ఎందుకు నిర్ణయించుకున్నారో పవన్ కల్యాణ్ విశదీకరించడం కొసమెరుపైంది. అంటే సాయిబాబా ముందే అనుకుని ఇక్కడ పుట్టారన్నమాట. నిజానికి వీరందరికంటే ఐశ్వర్యా రారు మాటలే మెరుగ్గా వున్నాయి. కులమతాలకు అతీతంగా ప్రేమతో జీవించాలని ఆమె చెప్పారు. దేవుడొక్కడే నన్నారు. విశేషమేమంటే ఆరెస్సెస్‌కు ఒక దశలో సాయిబాబా అంటే పడేది కాదు! ఇప్పటికి షిర్డీ సాయిబాబాను పూజించవద్దంటారు. ఎందుకంటే%ొ%మతం, దేవుడు వారి వ్యూహాలకు అనుగుణంగా వుంటేనే. నీకు బెనీ అబ్బకు బెబ్బే అని కథ. కోర్టులో జడ్జి ఏమడిగినా బెబ్బే అనాలని ట్రైనింగ్ ఇచ్చిన లాయర్‌కు కేసు గెలిచాక ఫీజడిగితే బెబ్బే అన్నాడట క్లయింట్. దర్శక ధీరుడు రాజమౌళి సంగతి అలాగే అయింది. అల్లూరి సీతారామరాజును కూడా రాముడిలా చిత్రించిన ఆయన అదే రామాంజనేయ యుద్ధంలో చిక్కుకుపోవలసి వచ్చింది. మహేష్‌బాబుతో రాబోయే చిత్రానికి 'వారణాసి' అని పేరు పెట్టి భారీ ప్రమోషన్ చేయాలని తలపెట్టారు. అయితే ఈవెంట్‌లో సాంకేతిక చిక్కులు వచ్చేసరికి హనుమంతుడు సహకరించడంలేదని విసుక్కున్నారు. రాజమౌళి తండ్రి, రచయిత అయిన విజయేంద్ర ప్రసాద్‌ను బిజెపి రాజ్యసభకు పంపింది. ఆయనతో పాటు భార్య రమ కూడా ఆంజనేయ భక్తులట. దేవుడిపై పెద్దగా నమ్మకం లేదనే రాజమౌళి%ొ%వారు చెప్పినట్టుగ హనుమంతులవారు తనకు సహాయం రాలేదని చమత్కరించారు. దాంతో సంఘపరివార్ వీరభక్తులు ఆయనపై ట్రోలింగ్‌లు గుప్పించడమే గాక కేసు కూడా పెట్టించేశారు. అంతవరకూ ఏదో అనుకుంటే కేంద్రమంత్రి బండి సంజరు సహా రంగంలోకి దిగిపోయారు. రాజమౌళి దేవుడిని నమ్మేలా చేయాలని ఆ దేవునికే రెకమెండ్ చేస్తున్నాడీ సంజయుడు. ఇక బిజెపి లాంఛనంగా బహిష్కరించిన ఎంఎల్‌ఎ రాజాసింగ్ ఏకంగా బెదిరింపు వీడియో చేశారు. ప్యాన్ ఇండియా, గ్లోబల్ స్థాయి చేరిన 'బాహుబలి'ని హిందువులు బహిష్కరించమంటున్నారు! ఏతావాతా వివాదాలమారి రాంగోపాల్ వర్మ మాత్రమే రాజమౌళికి తోడయ్యారు తప్ప ఘనమైన సినీ దిగ్గజాలందరూ గప్‌చుప్ అనుకోండి. ఇక అసలాయన కూడా ఎలా బయట పడాలా అని చూస్తున్నట్టు కనిపిస్తుంది మరి. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవారు ఆఖరి దెబ్బతో అదరగొట్టారా? గతంలో ట్రిబ్యునల్ల సభ్యుల పదవీ కాలం నాలుగేళ్లుగా నిర్ణయించి పొడగింపులు ప్రకటించడంపై సుప్రీంకోర్టు ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేసింది. దాంతో అలా చేసేందుకు వీలు కల్పించే చట్టమే తీసుకొచ్చారు. దీనిపై విచారణ మళ్లీ ఆయనే చేపట్టారు. ఎంతకూ నడవకపోతే విసుక్కున్నారు. కావాలని కేంద్రం నేను దిగిపోయాక దీన్ని తీసుకోవాలనుకుంటుందా అని ఆగ్రహించారు. ఎందుకంటే ఆయన ఈ వారం చివరలో పదవీ విరమణ చేస్తున్నారు. ఆయన కోపగించాక అటార్నీ జనరల్ వెంకట రమణి క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఎట్టకేలకు ఆయన బుధవారం తీర్పు వెలువరిస్తూ గత నిర్ణయాన్నే పునరుద్ఘాటించారు. మేము వద్దని తీర్పు చెప్పిన దాన్నే చట్టంగా మళ్లీ తీసుకువస్తారేమిటని ప్రశ్నించారు. మరో కేసులోనూ సుప్రీంకోర్టు ప్రభుత్వ సంస్థలను కాపాడేవిధంగా గత తీర్పును సవరించారు. ఎప్పుడో నిర్మించిన పిఎస్‌యు లు పర్యావరణహితం కాదంటూ ఇప్పుడు తొలగించడం, కూల్చడం సరికాదని తేల్చేశారు (దీనిపై తనతో విభేదించిన మరో న్యాయమూర్తిని తానే అడిగిమరీ అభిప్రాయం చెప్పించారు.). చివరి దెబ్బగా శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులపై సంతకానికి నిరవధిక జాప్యం రాజ్యాంగబద్ధం కాదని చెప్పేశారు.

# దేశాభివృద్ధికి ప్రసారాల చేయూత



ప్రసార భారతి అనేది భారతదేశ అతిపెద్ద ప్రసార సంస్థ. దీని ప్రధాన కార్యాలయం న్యూ ఢిల్లీలో ఉంది. ఇది పార్లమెంటు ద్వారా ఏర్పాటు చేయబడిన చట్టబద్ధమైన స్వయం ప్రతిపత్తి సంస్థ. దూరదర్శన్, టెలివిజన్ నెట్వర్క్, ఆల్ ఇండియా రేడియోలను కలిగి ఉంటుంది. బ్రిటిష్ రాజ్ సమయంలో జూన్ 1923 లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది. 1927 జూలై 23 న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది. 1927 జూలై 23 న బొంబాయి స్టేషన్, కలకత్తా స్టేషన్ 1927. ఆగస్టు 26 న ప్రారంభ మైనాయి. 1930 మార్చి 1 న కంపెనీ పరిసమాప్తి లోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1 న రెండు సంవత్సరాల పాటు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్ ను ప్రారంభించింది. 1936 జూన్ 8 న ఆల్ ఇండియా రేడియోగా మారింది. ఆకాశ వాణి ప్రపంచం లోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. దీని ప్రధాన కార్యాలయము కొత్త ఢిల్లీ లోని పార్లమెంటు వీధిలో భారత పార్లమెంటు ప్రక్కనే ఉన్న ఆకాశవాణి భవన్ లో ఉంది. ఆలిండియా రేడియో ప్రభుత్వ ఆధికారిక రేడియో ప్రసార సంస్థ. ఇది భారత ప్రభుత్వ సమాచార యంత్రాంగం ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి యొక్క విభాగము. దూరదర్శన్ కూడా ప్రసార భారతిలో భాగమే. ప్రసార భారతి చట్టంను పార్ల మెంటు ఏకగ్రీవంగా ఆమోదించిన తరువాత 1990 సెప్టెంబర్ 12 న భారత రాష్ట్రపతి అంగీకారం పొందింది. ఇది చివరకు నవంబర్ 1997 లో అమలు చేయబడింది. భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధీనంలో 1997 నవంబరు 23న స్థాపించ బడింది. ప్రసార భారతి చట్టం, 1990లో పేర్కొన బడిన ప్రసార భారతి కార్పొరేషన్ సంబంధిత ప్రధాన లక్ష్యాలు... దేశ ఐక్యతను, సమగ్రతను, రాజ్యాంగం ప్రసాదిం చిన విలువలను నిలబెట్టడం. జాతీయ లేదా అంతర్జాతీయ ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అన్ని విషయాలపై స్వేచ్ఛగా, నిజాయితీగా మరియు నిష్పక్ష పాతంగా తెలియ జేయడానికి పౌరుడి హక్కును పరిరక్షించడం మరియు దాని స్వంత అభిప్రా యాన్ని లేదా భావజాలాన్ని సమర్థించకుండా విరుద్ధమైన అభిప్రాయాలతో సహా సరసమైన మరియు సమతుల్య సమా చారాన్ని అందించడం. జాతీయ సమైక్యతను ప్రోత్సహించ డానికి, అక్షరాస్యత, వ్యవసాయం, గ్రామీణా భివృద్ధి, పర్యావరణం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాలలో విద్య మరియు వ్యాప్తిపై ప్రత్యేక శ్రద్ధ చూపడం. మహిళల సమస్యలపై అవగాహన కల్పించడం మరియు సమాజంలోని పిల్లలు, వృద్ధులు మరియు ఇతర బలహీన వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం. విభిన్న సంస్కృతులు, క్రీడలు మరియు ఆటలు మరియు యువత వ్యవహారాలకు తగిన కవరేజీని అందించడం. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడం, శ్రామిక వర్గాలు, మైనారిటీలు మరియు గిరిజన వర్గాల హక్కులను పరిరక్షించడం. పరిశోధనను ప్రోత్సహించడానికి మరియు ప్రసార సాంకేతికతలో బ్రాడ్కాస్టింగ్ ఫ్యాకల్టీలను అభివృద్ధిని విస్తరించడం లక్ష్యాలుగా ప్రసార భారతి స్థాపన జరిగింది. భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి చట్టం ద్వారా, అన్ని ఆస్తులు, అప్పులు, బాధ్యతలు, చెల్లించాల్సిన డబ్బు చెల్లింపులు, అలాగే ఆకాశవాణి, దూరదర్శన్ లు అన్ని చట్టపరమైన చర్యలు ప్రసార భారతికి భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ అనువర్తింప జేసింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చేసరికి 6 ఆకాశవాణి కేంద్రాలు (కలకత్తా, ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, లక్నో, తిరుచిరాపల్లి) మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు 215 ఆకాశవాణి కేంద్రాలు 337 ప్రసార కేంద్రాలతో 99.13 శాతం ప్రజలకు ప్రస్తుతం సమాచారాన్ని, విజ్ఞానాన్ని, వినోదాన్ని అందిస్తున్నాయి. దూరదర్శన్ ఇండియా, దూరదర్శన్ అంతర్జాతీయ ఛానెల్ డిడి ఇండియా 37 దేశాలలో అందుబాటులో ఉంది. ఇది ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్ లోని హాట్స్టార్, ఐటివి ప్లాట్ఫారమ్లలో కూడా అందు బాటులో ఉంది. న్యూస్ ఆన్‌ఎయిర్ యాప్, యాప్2 మిలియన్ కంటే ఎక్కువ డౌన్లోడ్లను కలిగి ఉంది. ఇది 270 కంటే ఎక్కువ రేడియో, టీవీ ప్రత్యక్ష ప్రసారాలను అందిస్తుంది. డిడి ఫ్రీ డిష్ దేశంలోనే అతిపెద్ద డిటిహెచ్ ఆపరేటర్ 40 మిలి యన్లకు పైగా గృహాలకు చేరువైంది. ప్లాట్ఫారమ్లో 50ప్లస్ అంకితమైన విద్యా ఛానెల్లతో సహా 116 టివి ఛానెళ్లు ఉన్నాయి. 2020- 21లో రూ.700 కోట్లకుపైగా ఆదాయాన్ని ఆర్జించింది. ప్రసార భారతి న్యూస్ సర్వీసెస్ టెలిగ్రామ్ ఛానెల్, ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా ప్రసార భారతి డిజిటల్ న్యూస్ వింగ్గా స్థిరపడింది. దీని ట్విట్టర్ హ్యాండిల్కు వంద కెప్లస్ అనుచరులు న్నాయి. టెలిగ్రామ్ ఛానెల్కు 15కె ప్లస్ వినియోగ దారులున్నారు. ఆల్ ఇండియా రేడియో సేవలు దేశవ్యాప్తంగా 420 స్టేషన్లను కలిగి, దేశ విస్తీర్ణంలో దాదాపు 92 శాతం మొత్తం జనాభాలో 99.19శాతానికి చేరుకుంటున్నది. 23 భాషలలో, 179 మాండలికాలలో ప్రసారాలు జరుగుతున్నాయి.

# శాస్త్రవిజ్ఞానగని జగదీశ్ చంద్రబోస్



మన దేశ ఔన్నత్యాన్ని విదేశాలకు చాటి చెప్పిన మేటి శాస్త్రవేత్త జగదీశ్ చంద్రబోస్. రేడియో విజ్ఞానంలో పితామహునిగా పేర్కొంటారు. ఒక అసాధారణ వ్యక్తి. భౌతిక శాస్త్రవేత్తగా, జీవశాస్త్రవేత్తగా, జీవ భౌతిక శాస్త్రవేత్తగా, వృక్ష శాస్త్రవేత్తగా, పురావస్తు శాస్త్రవేత్తగా జగద్విఖ్యాతి పొందిన బహుముఖ ప్రజ్ఞాశాలి, విజ్ఞానఖని బోస్. సైన్స్ ఫిక్షన్లను కూడా రచయిత కూడా. రేడియో, మైక్రోవేవ్ ఆప్టిక్స్ తో వృక్షశాస్త్రంలో గణనీయ ఫలితాల్ని సాధించిన బోస్ 1904లో అమెరికా నుంచి పేటెంట్ హక్కులు పొందిన తొలి శాస్త్రవేత్త, 1858 నవంబర్ 30న బెంగాల్ ప్రావిన్స్ (నేటి బంగ్లాదేశ్)లోని మున్సిగంజ్‌లో 1858 నవంబర్ 30 న బంగ్లాదేశ్‌లోని మైమెన్‌సింగ్‌లో ప్రభుత్వంలో అసిస్టెంట్ కమిషనర్, బ్రహ్మ సమాజ్ సభ్యుడు భగవాన్ చంద్రబోస్‌కు ఆయన జన్మించాడు. భారతీయ సంప్రదాయాలకు అనుగుణంగా పెరిగిన అతని తండ్రి ఇంగ్లీష్ నేర్చుకునే ముందు బెంగాలీ నేర్చుకోవాలని అనుకున్నాడు. అతను ఒక స్థానిక పాఠశాలలో చదివాడు, అక్కడ అతని క్లాస్‌మేట్స్ విభిన్న వర్గాలు మరియు మతాలకు చెందినవారు. అతను కలకత్తాలోని సెయింట్ జేవియర్స్ పాఠశాలలో చేరాడు. అక్కడ జెస్యూట్ పూజారి ఫాదర్ యూజీన్ లాఫాంట్ ద్వారా సహజ శాస్త్రాలపై ఆసక్తిని పెంచు కున్నాడు. ప్రాథమిక విద్య సమయంలో బోస్ వద్ద - ముస్లిం నౌఖరు కుమారుడు కుడివైపున, మత్స్య కార్మికుని కుమారుడు ఎడమ వైపున కూర్చునే వారు. వారు చెప్పే పశు పక్ష్యాదుల కథలను బోస్ శ్రద్ధగా వినేవాడు. ప్రకృతిలోని జీవాలపై పరిశోధనాసక్తి కలగడానికి తన స్నేహితుల కథలే అంకురార్పణ చేశాయని ఆయన చెప్పేవారు. కలకత్తాలోని సెయింట్ జేవియర్ కళాశాల నుండి డిగ్రీ పూర్తి చేసి, వైద్య విద్య అభ్యసించేందుకు ఆయన లండన్ వెళ్లాడు. ఆరోగ్యం సహకరించని కారణంగా అక్కడ విద్యాభ్యాసం కొనసాగించలేక తిరిగి భారత దేశానికి చేరు కొ న్నారు. తర్వాత బోస్ ఇంగ్లాండ్‌లో సివిల్ సర్వీసెస్ పరీక్ష రాయాలని అనుకున్నాడు. కాని మనసు మార్చుకుని తన బావ ఆనందమోహన్ బోస్ సిఫార్సుపై కేంబ్రిడ్జ్‌లో నేచురల్ సైన్స్ చదివాడు. అక్కడ ఆయనకు ప్రముఖ ఉపాధ్యాయులు ఫ్రాన్సిస్ డార్విన్, జేమ్స్ దేవర్ మరియు మైఖేల్ ఫోస్టర్ బోధించాడు. ఆయన ఇంగ్లాండ్‌లో ఉన్న సమయంలో, ప్రఫుల్లా చంద్రరేతో స్నేహం చేశాడు. తరువాత ఆయన రసాయన శాస్త్రవేత్తగా కీర్తిని పొందాడు.కలకత్తాలోని ప్రెసిడెన్సీ కళాశాలలో భౌతికశాస్త్ర ఆచార్యునిగా చేరాడు. జాతి వివక్ష పరాకాష్ఠకు చేరిన ఆ విద్యాసంస్థలో తన ఉద్యోగంలో జాత్యహంకారాన్ని ఎదుర్కొన్నాడు, అయన జీతం బ్రిటిష్ సహచరుల కంటే చాలా తక్కువ. బోస్ మూడేళ్లపాటు జీతం తీసుకోకుండా బోధించడం ద్వారా నిరసన తెలుపుతూ, తగినన్ని సౌకర్యాలు ఆర్థిక సాయం అందకున్నప్పటికీ పట్టుదలతో పరిశోధనలను కొనసాగించాడు. తరువాత, కళాశాల ఆయన నియామకాన్ని శాశ్వతంగా రద్దు చేసింది. జీతం బకాయిలను చెల్లించింది. 1917 లో, కలకత్తాలో బోస్ ఇన్స్టిట్యూట్ను స్థాపించాడు. అక్కడ శాస్త్రవేత్తలు మొక్కలపై పరిశోధనలు జరిపారు. రేడియో సిగ్నల్స్ ను గుర్తించడానికి అర్ధవాహక జంక్షన్లను మొట్టమొదటి సారిగా వాడిన బోస్ వైర్లెస్ సిగ్నలింగ్ పరిశోధనలో అత్యద్భుత ప్రగతిని సాధించ గలిగాడు. రేడియో సిగ్నల్స్ ను గుర్తించడానికి అర్థవాహక జంక్షన్ లను మొట్టమొదటి సారిగా వాడింది బోసే. 1901 లో రాయల్ సొసైటీ ఆఫ్ లండన్‌లో బోస్ నిర్వహించిన ఒక ప్రసిద్ధ ప్రయోగం, మనుషుల మాదిరిగానే మొక్కలకు కూడా భావాలు ఉన్నాయని తేలింది. ఆయన ఒక మొక్కను బ్రోమైడ్ ద్రావణాన్ని కలిగి ఉన్న పాత్రలో ఉంచాడు, ఇది విషపూరిత మైనది. తన పరికరాన్ని ఉపయోగించి, మొక్క విషానికి ఎలా స్పందిస్తుందో తెరపై చూపించాడు. తెరపై వేగంగా, కదలికను చూడగా, అది చివరికి చనిపోయింది. ఒక జంతువును విషంలో ఉంచితే ఇలాంటిదే జరిగి ఉండేది. విషం కారణంగా మొక్క చనిపోయింది. బోస్ తన ఇన్స్ట్రుమెంట్ ను క్రెస్కోగ్రాఫ్ అని పిలిచాడు. మరిన్ని ప్రయోగాలు చేశాడు. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది శాస్త్రవేత్తలు ఆయన కనుగొన్న వాటిని ప్రశంసించారు. వ్యాపార దృష్టి ఏ మాత్రం లేని బోస్ తన పరిశోధనలను ఇతర శాస్త్రవేత్తలు వినియోగించుకుని, వాటి ఆధారంగా మరిన్ని కొత్త ఆవిష్కరణలు జరగాలనే సదుద్దేశంతో తన పరిశోధనలను బహిర్గత పరిచాడు. ప్రధానంగా తాను కను గొన్న క్రెస్కోగ్రాఫ్ సాయంతో వివిధ పరిస్థితులలో మొక్కల స్పందనను పరి శోధనాత్మకంగా నిరూపించాడు. జంతువుల, వృక్షాల కణజాలాలలో సమాంతర పరిశోధనలు చేసి ఉపయోగ కరమైన ఫలితాలు సాధించాడు. రేడియో తరంగాలను గుర్తించడానికి ఉపయోగించే కోహెరర్ అనే పరికరాన్ని మెరుగు పరిచాడు. 1887 లో, బ్రహ్మ సమాజ్ సంస్కర్త దుర్గా మోహన్ దాస్ కుమార్తె అబాలాను వివాహం చేసుకున్నాడు. 1896 లో, రేడియో తరంగాలపై పరిశోధన చేస్తున్న గుగ్లిఎల్మో మార్కోనిని కలిశాడు. జగదీష్ చంద్రబోస్ వైర్లెస్ టెలిగ్రాఫీని కనుగొన్నాడు. 1895 లో ప్రదర్శనను కూడా నిర్వహించాడు, కాని ఆయన పేటెంట్ కోసం దాఖలు చేయలేదు. మరోవైపు ఇటాలియన్ శాస్త్రవేత్త గుగ్లిఎల్మో మార్కోనీ 1897 లో బోస్ ప్రదర్శన తరువాత రెండు సంవత్సరాల అనంతరం ఇదే విధమైన ప్రదర్శన చేసాడు, కాని మార్కోని 1896 లో పేటెంట్ కోసం దాఖలు చేశాడు. కాబట్టి, బోస్ ఈ రంగంలో మార్గదర్శక పని చేసినప్పటికీ, మార్కోనీ ఈ ఆవిష్కరణకు ఘనత పొందాడు. 1937 నవంబర్ 23న తన 78వ ఏట బోస్ అవిభక్త భారతావని లోని బెంగాల్ ప్రావిన్స్ లోని నేటి జార్ఖండ్‌లోని గిరిడీలో కన్ను మూశాడు. బోస్ మరణించిన 80 సంవత్సరాల అనంతరం కూడా ఆయన చేసిన కృషి అందించిన గణనీయ సేవలు, సాధించిన ఫలితాలను ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది అనునిత్యం గుర్తు చేసుకుంటునే ఉన్నారు.

## నిశ్శబ్దంగా రాలిపోతున్నారు

మన భారతదేశానికి ఊహించని ప్రమాద ఘంటికలు ముమ్ముందు ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఏ దేశానికైనా ప్రధాన ఆర్థిక వనరు మానవ వనరు. అందులోనూ యువతే దేశానికి ప్రధాన ఆర్థిక వనరు. దేశంలో యువత ఎక్కువగా ఉంటే ఆ దేశం అంతవేగంగా అభివృద్ధి చెందుతుంది. ఈ కారణం చేతనే తన దేశంలో యువత సంఖ్యను గణనీయంగా పెంచేందుకు చైనా అధిక సంతానం దేశంగా అక్కడి ప్రజలను ప్రోత్సహిస్తోంది. ఇలా ప్రతి దేశం యువత సంఖ్య పెంచేందుకు నానాపాట్లు పడుతున్నాయి. కానీ అందుకు భిన్నంగా మన దేశంలోని వాతావరణం కనిపిస్తోంది. దేశానికి నేడు యువత సంఖ్య బలంగా ఉంది. ఇది సంతోషించదగ్గ పరిణామమైతే ఈ వనరు ఆ కారణంగా చేజారుతోందన్న ఆందోళనకరమైన పరిస్థితి మరోవైపు కనిపిస్తోంది. దీనికి కారణం లేకపోలేదు. భారత యువతలో ఆత్మహత్యలు పెరుగుదల. భారతదేశం అభివృద్ధిలో దూసుకుపోతున్న ఈ తరుణంలో, ఆ విజయాల వెను దాగిఉన్న ఒక చీకటి సత్యాన్ని మనం తప్పక గుర్తించాలి. అదే భారత యువతలో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, ఆత్మహత్యల సంఖ్య. సాంకేతిక ప్రగతి, ఆర్థికాభివృద్ధి గురించి మనం ప్రతిరోజూ మాట్లాడుతున్నా మన యువతరం ఎదుర్కొంటున్న భావోద్వేగ పోరాటాల గురించి మాట్లాడటానికి మాత్రం చాలా అరుదుగా సిద్ధమవుతున్నాం. ఈ నిశ్శబ్దం ఇప్పుడు ప్రాణాలను బలిగొంటోంది. భారత ప్రజా ఆరోగ్య ఫౌండేషన్ (పిహెచ్‌ఎఫ్‌ఐ) తాజా నివేదిక అందించిన గణాంకాలు మనల్ని తీవ్రంగా కలవరపెడుతున్నాయి. 15 39 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న భారతీయుల్లో ఆత్మహత్యలు ఇప్పుడు ప్రధాన సమస్యగా మారుతోంది. ఇది కేవలం ఒక గణాంకం కాదు. ఇది మన సామాజిక వ్యవస్థలోని లోపాలను, కౌన్సిలింగ్ సేవల్లోని అంతరాలను, మానసిక ఆరోగ్యానికి మనం ఇస్తున్న ప్రాధాన్యత లేమిని ఎత్తిచూపుతోంది. మన యువతరం అనేక వైపులనుండి తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ప్రపంచంలోనే అత్యంత కఠినమైన ప్రవేశ పరీక్షలు, కొద్దిపాటి ఉద్యోగాలకోసం తీవ్రమైన పోటీ. ఇవన్నీ యువతపై అపారమైన మానసిక భారాన్ని మోపుతున్నాయి. వైఫల్యంపై ఉన్న సామాజిక తీర్పు, భయం వారిని మరింత కృంగదీస్తోంది. తమ పిల్లలు డాక్టర్లు లేదా ఇంజినీర్లు కావాలన్న తల్లిదండ్రుల అంచనాలు, వాటిని చేరుకోలేకపోతున్నామన్న భావన యువతలో ఆందోళనను పెంచుతోంది. సోషల్ మీడియాలో ఇతరుల 'పరిపూర్ణమైన' జీవితాలు, విజయాలు చూసి, తమ జీవితాలు అంత గొప్పగా లేవని భావించడం, నిరంతరం ఇతరులతో పోల్చుకోవడం వంటివి యువతలో తీవ్ర నిరాశ, ఒంటరితనాన్ని పెంచిపోషిస్తున్నాయి.

# విద్యార్థికి విద్యతో పాటు నైతిక విలువలు అత్యంత ముఖ్యం

: డా. జిల్లెల చిన్నారెడ్డి



**అగ్ని ధార న్యూస్ కొత్తకోట వనపర్తి జిల్లా :** కొత్తకోట మండలం విలియంకొండ గ్రామంలో రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి స్కూల్‌లో అదనపు గదుల విస్తరణ, డార్మెటరీ హాల్, డైనింగ్ హాల్ నిర్మాణం కోసం నిర్వహించిన భూమిపూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నారెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన డా. చిన్నారెడ్డి విద్యతో పాటు నైతిక విలువలు ప్రతి విద్యార్థికి అనివార్యమని చెప్పారు. రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి జీవితాన్ని స్మరించుకుంటూఆయన 1869 ఆగస్టు 22న రాయన్‌పేట గ్రామంలో జన్మించారని, బాల్యంలోనే తల్లి మూడు రోజుల్లో, తండ్రి ఐదేళ్లకే మరణించడంతో మేనమామ వామన్‌రెడ్డి సంరక్షణలో పెరిగిన విషయాన్ని గుర్తుచేశారు. వెంకట్రామిరెడ్డి కేవలం 16 ఏళ్లకే పోలీసు అమీన్ సాబ్ గా ఎంపికై ప్రజాసేవకు అంకితమయ్యారని తెలిపారు. పేద విద్యార్థుల విద్య కోసం ఆయన స్థాపించిన రెడ్డి హాస్టల్ ఎంతోమంది జీవితాలను మార్చిందని, తాము కూడా హాస్టల్‌లో ఉంటూ విద్యను అభ్యసించామని చిన్నారెడ్డి పేర్కొన్నారు. ఆర్ బి వి ఆర్ స్కూల్‌లో చదువుకోవడం విద్యార్థుల అదృష్టమని ఆయన అన్నారు. చదువు ఒక్కటే మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళు ందని, ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యను నిర్లక్ష్యం చేయకుండా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులను పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ చేపట్టిన 'రైసింగ్ తెలంగాణ 2024' లక్ష్యాల్లో విద్యార్థులూ భాగస్వాములవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావుల రవీందర్ నాథ్ రెడ్డి, బసిరెడ్డి, వనపర్తి జిల్లా జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జిల్లా రెడ్డి సేవా సమితి అధ్యక్షులు తలకంటి నారాయణరెడ్డి, గంగవరం రామకృష్ణారెడ్డి, ఆర్‌బివిఆర్‌ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు,మిరాసిపల్లి గ్రామ

## బడి బయట పిల్లల సమగ్ర సర్వే

సాగర్ రోడ్ లో సర్వే చేసిన సిఆర్పి బాలసాని వెంకటేశం.



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** సమగ్ర శిక్ష ప్రాజెక్టు ఆదేశాల మేరకు బడిబయట పిల్లలను గుర్తించుటలో భాగంగా శనివారం రోజున పెద్దపల్లి లోని సాగర్ రోడ్ లో సర్వే నిర్వహించినట్లు పెద్దపల్లి క్లస్టర్ సి ఆర్ పి బాలసాని వెంకటేశం తెలిపారు. ఈ నెల 20 నుండి డిసెంబర్ 30 వరకు పెద్దపల్లి పట్టణం లో జరుగు ఇంటింటి సర్వేలో బడి మధ్యలో మానేసిన విద్యార్థులను గుర్తించి వారి వివరాలు ప్రభంద్ పోర్టల్ ద్వారా ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుంది అని, తద్వారా వచ్చే విద్యా సంవత్సరం లో 6 నుండి 14 సం. వయసు గల వారిని వారి వయస్సుకు తగ్గ తరగతి లో చేర్పించడం తో పాటు 15నుండి 19సం. వయసు గల బడి మానేసిన విద్యార్థులను ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్, ఇంటర్ పరీక్షలు వ్రాయిచడం జరుగుతుంది అని పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణ ప్రజలు మీ పిల్లల వివరాలు అందించి సర్వేకు సహకరించాలని కోరారు.

## ప్రతి ఒక్కరూ రక్త దానం చేయండి ప్రాణ దాతలు అవ్వండి

ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బస్ స్టాప్ ముందు కల్వకుర్తిలో రక్త దాన శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది అని మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం కలదు. వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేయబడును. రక్త దానం చేయడం అంటే మరొకరికి ప్రాణ దానం చేయడమే,అని ఆయన అన్నారు రక్త దానం చేద్దాం మనము కూడా ప్రాణ దాతల మవుదం అని అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలి అని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## మహిళా ఆర్థిక స్వావలంబనే కాంగ్రెస్ లక్ష్యం

ఎమ్మెల్యే మేఘారెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి, జంగమయ్యపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా ప్రభుత్వం పలు సంక్షేమ చర్యలు చేపట్టిందని అన్నారు. ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ, ఆదర్శ పాఠశాలలో మహిళలకు ప్రాధాన్యం, పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారీలో మహిళా సమాఖ్యల పాత్ర, వడ్డీలేని రుణాలు, విద్యార్థులమెసే ఛార్జీల పెంపు వంటి పథకాలు మహిళల సాధికారతకు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టడం కూడా మహిళలపట్ల ప్రభుత్వ కట్టుబాటు అని చెప్పారు. గత పదేళ్లలో మహిళలను పట్టించుకోని నాయకులు ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరమన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి మరింత వేగముంటుందని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, సత్రనాయక్, బాలశివుడు, మాజీ జడ్పీటిసి సభ్యులు వెంకటస్వామి, రమేష్ గౌడ్, వేణుగోపాల్, తిరుపతిరెడ్డి, శ్రీశైలం తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నారాయణరెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండ పల్లి మండలం లోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన జక్కు నారాయణరెడ్డి అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడి పార్థివ దేహానికి పూల మాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మిట్టుపల్లి అంజయ్య గుప్త, ఏమిరెడ్డి పాండురంగారెడ్డి, ఏమిరెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య, నాయకులు గట్టిపలపల్లి దేవిడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏరువ రాజలింగం, ఉపాధ్యక్షులు దుగపురం రఘు,మాకం వీరేశలింగం, మాకం జనార్ధన్, కన్వెన్షన్ కాలూరి రామచంద్రి, కాగుల కుమార్ యాదవ్, కడారి పర్వతాలు యాదవ్, తాహెర్, దాసరి విష్ణు, గొడుగు నాని, తలకొండపల్లి మండల విలేకరులు చంద్రకుమార్, విష్ణు, వెంకట్ రెడ్డి, శేఖర్ మహేష్, గ్రామస్తులు బంధువులు పెద్ద ఎత్తున అంతిమ వీడ్కోలు కార్యక్రమంలో పాల్గనడం జరిగింది

## బాల్యా వివాహాలు వద్దు అమ్మాయిలకు చదువు ముందు

ప్రచార రథాన్ని ప్రారంభించిన కసిరెడ్డి నారాయణరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమానగల్ పట్టణంలో ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ ఆవరణలో కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా బల్యా వివాహ నిర్మూలన అవగాహన ప్రచార రథం ప్రారంభించడం జరిగింది ఈకార్యక్రమంలో ఆమానగల్ సీడీపీవో శాంతిరేఖ, ఆమనగల్ మున్సిపాలిటీ కమిషన్ శంకర్ నాయక్, ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కృష్ణ నాయక్,డిప్యూటీ తహసీల్దార్ వినోద, సూపర్వైసర్ అనిత, కె ఎన్ ఆర్ యువసేన మెకానిక్ బాబా, ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర కార్యదర్శి పరిద్ ,దేవేంద్రాచారి, శ్రీలత పాల్గొన్నారు

## అధికారంలో ఉన్నప్పుడు కవితకు బీసీలు గుర్తుకు రాలేదా?

ఉద్యమకారులకు క్షమాపణచెప్పి వనపర్తికి రావాలి

:మడ్ల దేవన్ననాయుడు



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** రాష్ట్రంలో బి.ఆర్.ఎస్ దుకాణం బంద్ అయిందని కల్వకుంట్ల కవిత ఇప్పుడు జనం బాట ద్వారా మరి బీసీలు అంటూ మరో దుకాణం పెట్టిందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు. విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బి ఆర్. ఎస్. ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా ఎంత ఉన్నదో బయట పెట్టకుండా కుట్ర పూరితంగా వ్యవహరించి నేడు బీసీలపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కపట ప్రేమ చూపించడం దుర్మార్గమని కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు. అన్నారు అధికారంలో ఉన్న పార్టీకి బీసీ సంఘాల నాయకులని కలవడానికి ఇష్టపడని కేసీఆర్ అధికారంలో ఉండి కులగణన గురించి ఏనాడు ఆలోచించని బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు బీసీల గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందన్నారు. నేడు బీసీలకు న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే జరుగుతుందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా అసెంబ్లీలో బీసీ కులగణన తీర్మానం చేయడం జరిగిందని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని, 50 శాతం రాజకీయ రిజర్వేషన్ల సీలింగ్ ని ఎత్తివేస్తామని ఇప్పటికే రాహుల్ గాంధీ ప్రకటించారన్నారు. గత ప్రభుత్వం 33 శాతం ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించిన చరిత్ర కేసీఆర్ ది అని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో బీసీలకు అడుగడుగున అన్యాయం జరిగింది అన్నారు. కులగణన పూర్తయిన తర్వాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన సంగతి కవిత తెలుసుకోవాలని దేవన్న నాయుడు హితవు పలికారు

## ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** చారకొండ మండల కేంద్రంలో లైన్స్ క్లబ్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీధర్,శ్రీనివాస్,ధారమోనీ గణేష్,వైద్య బృందం సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**వెల్దండ మండలం పోతేపల్లి గ్రామంలో డీలర్ వెంకటయ్య మాతృమూర్తి అనారోగ్యం వల్ల చనిపోవడం జరిగింది బిఆర్ఎస్ యువ నాయకుడు పోలే అశోక్ ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ 5000 వేల రూపాయలు, మాజీ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ 10,000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తగుళ్ల కొండలు యాదవ్ ,పోలే అశోక్, ఈదులపల్లి శ్రీనివాసులు, బాల్ జంగయ్య, తాండ్ర శ్రీనివాసులు, అంజి మాస్టర్, తానీషా యాదవ్, లింగమయ్య, పోతే పల్లి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కొత్తకోటలో భారీ పాదయాత్ర




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** కేంద్ర ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ, మేరా యువ భారత్ (మై భారత్) ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకుని చేపట్టిన పాదయాత్రకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రారంభ ఏర్పాట్లు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ కోట నాయక్ మాట్లాడారు. కొత్తకోట టౌన్‌లో 25వ తేదీన జరగనున్న ఈ భారీ పాదయాత్రలో విద్యార్థులు, విద్యార్థినీలు, యువజన సంఘాలు, జాతీయవాద పౌరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ రాజేందర్ గౌడ్, కో–కన్వీనర్ బచ్చు రాములు, భూపతి గౌడ్, గజరాజుల తిరుమలేష్, రాజేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డిహెచ్ఎంఓ, డిఐఓ తదితర అధికారులు పాల్గొన్నారు. పాదయాత్ర విజయవంతం కావాలనే లక్ష్యంతో పోస్టర్‌ను సమావేశంలో విడుదల చేశారు. సర్దార్ పటేల్ సిద్ధాంతాలను యువతలో వ్యాప్తి చేయడానికి అందరూ చురుకుగా పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన నిదురం అంజమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్ మాజీ సర్పంచ్ రాములు, బీ ఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మొక్తాల జంగయ్య గౌడ్,యాదవ సంఘం అధ్యక్షులు చెన్నయ్య, ఉపాధ్యక్షులు కొమురయ్య,సంఘం మాజీ అధ్యక్షులు యాదయ్య,కటికేల శేఖర్ యాదవ్,గౌరవ అధ్యక్షులు శ్రీను,నిదురం అశోక్, ఆవుల బాలకిష్టయ్య, అజయ్ యాదవ్, కృష్ణ, కృష్ణయ్య వారి కుటుంబ సభ్యులు చెన్నయ్య, అంజయ్య పాల్గొన్నారు

## నారాయణరెడ్డి మరణం విషాదకరం

**మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన జక్కు నారాయణ రెడ్డి అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలిసి ఆయన మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆయన తో పాటు పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, డేవిడ్, తది తరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**11 వేల రూపాయలు అందజేసిన మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం లోని, పంజుగుల గ్రామానికి చెందిన నిరుపేద వైశ్యులు పోల శ్రీనివాసులు ముత్యాలు అకారణంగా మృతి చెందారు. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సానుభూతి తెలుపుతూ అంతక్రియలకు 11,000 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దారమోని గణేష్,మాజీ వార్డు సభ్యులు ఖాజా, మాజీ కో ఆప్షన్ సభ్యులు యెలిసా, కొండల్ రెడ్డి,పోల మల్లీశ్వర్, కృష్ణమా చారి,సలీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరుగుతే తప్ప పట్టించుకోరా

**– పెద్ద ప్రమాదం జరిగే వరకు స్పందించారా**



**అగ్నిధార గోదావరిఖని టౌన్ నవంబర్:22** గోదావరిఖని పట్టణం లో 5ఇంక్లైన్ చౌరస్తా నుంచి విఠల్ నగర్ వెళ్ళే రహదారి మొత్తం గుంతల మయంగా మారింది నిత్యం వందలాది వాహనాలు స్కూల్ పిల్లలు ఇదే రహదారి గుండా వెళ్తూ ప్రమాదాలకు గురి అవుతున్నారు. సింగరేణి కార్మికులు నిత్యం విధులకు వెళ్తూ ఉంటారు ఇక్కడ ఎన్నో ప్రమాదాలు జరిగిన కూడా సింగరేణి అధికారులు పట్టించుకోవడం లేదు ఇటీవల సింగరేణి అధికారికి మరమ్మతు లు చేయాలి అని చెప్పి కటుకు ప్రవీణ్ ఆధ్వర్యం లో డివిజన్ ప్రజలు తో కలిసి సింగరేణి అర్జీ 1 జీఎం కి వినతి పత్రం ఇచ్చిన కూడా స్పందన లేకుండా పోయింది అధికారులు చొరవ తీసుకొని రోడ్డు ను మరమ్మతులు చేయాలి అని డివిజన్ ప్రజలు కోరుతున్నారు

## బూటకపు ఎన్ కౌంటర్ లు ఆపాలి

**ఎన్కౌంటర్ల ను ఖండిస్తూ సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ నిరసన.**

**నరేష్ జిల్లా సహాయ కార్యదర్శి సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ.**




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** ఎన్ కౌంటర్ ల పేరుతో మావోయిస్టు పార్టీ నాయకులను, కార్యకర్తలను కేంద్ర ప్రభుత్వం కాల్చి చంపడాన్ని ఖండిస్తూ శనివారం గోదావరిఖనిలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్రకమిటీ పిలుపులో బాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్ల జెండాలు, ప్ల కార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈసందర్భంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్. మాట్లాడుతూ...మధ్యభారతంలోని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్ట పెట్టేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అండగా ఉన్న మావోయిస్టు పార్టీ నాయకులను, సానుభూతి పరులను పెద్ద ఎత్తున బూటకపు ఎకౌంటర్లలో కాల్చి చంపుతున్నారని, వెంటనే ఆపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరుపాలని డిమాండ్ చేసారు. మావోయిస్టు నాయకుల నిర్మూలన ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం లొంగుబాటు కోసం వచ్చిన నాయకులను పట్టుకొని కాల్చి చంపుతున్నారనే ప్రచారం జరుగుతుందని, అదేవిధంగా పోలీసు అదుపులో మావోయిస్టు ముఖ్య నాయకులు పోలీసుల అదుపులో ఉన్నారనే ప్రచారం విస్తృతంగా జరుగుతుందని, నిజంగా పోలీసుల అదుపులో మావోయిస్టులు ఉంటే వారికి ప్రాణానికి హాని తలపెట్టకుండా కోర్టులో అప్పజెప్పాలని, లేనిచో వామపక్ష పార్టీల, ప్రజలు, ప్రజాస్వామిక వాదులతో కలిసి దేశవ్యాప్త ఆందోళన కార్యాక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యాక్రమంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బి అశోక్, చిలుక శంకర్, ఐ రాజేశం, మేరుగు చంద్రయ్య, ఎం దుర్గయ్య, పైడిపల్లి రమేష్, ఎం కొమరయ్య, గుండు రాజయ్య, దుర్గం పోచం, రాయపోచం, ప్రేమ్ కుమార్, కాంపెల్లి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

**జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారమేది .**

**టీయూడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఏవో కు వినతి.**

**ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ల ప్రక్రియ ప్రారంభించాలి.**




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని శనివారం టీయూడబ్లుజేఫ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో దురిశెట్టి శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడాకుల భిక్షపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయని, అనేక ఒడిదొడుకుల మధ్య వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందించాలని, జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

**ఇండ్ల స్థలాలు కేటాయించాలి..**

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ఏళ్లుగా వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్న అనేక మంది జర్నలిస్టులకు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో జర్నలిస్టులకు అనుకూలంగా కొత్త విధానం ద్వారా ఇండ్ల స్థలాలు ఇచ్చేలా ప్రభుత్వం ఆలోచించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని, వెంటనే హెల్త్ కార్డులు జారీ చేసి ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం అందేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరారు.

**అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలి..**

కొత్త అక్రిడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేసి వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడిటేషన్ కార్డులివ్వాలివ్వాలని ఆ వినతిపత్రంలో కోరారు. దీంతో పాటు ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. పలు సంఘటనల్లో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, దీని కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తేవాలని కోరారు.

**మహిళా జర్నలిస్టులను ప్రోత్సహించాలి..**

జర్నలిజంలో మహిళలది ప్రత్యేక స్థానమని ఆ జర్నలిస్టులకు పని చేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని, ప్రభుత్వం మీడియా సంస్థలు వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరారు.

**ఎంపానల్‌లో చేర్చాలి..**

అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలన్నింటికి అవకాశం కల్పించి వాటిని ఎంపానెల్మెంట్లో చేర్చి వారికి కూడా ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని అవకాశాలు కల్పించాలి. జర్నలిస్టుల దయనీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే పై సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు. జర్నలిస్టులు, కమిటీ సభ్యులు రమేష్, రాజు, శివ, లింగన్న, పూసల రవి, కోటేష్, క్రాంతికిరణ్, రాజ్ కుమార్, సంపత్ కుమార్,, ఉన్నారు.

# ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 19న (మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారు.ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలనే లక్ష్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది.ఇది మహిళల ఆత్మగౌరవాన్ని, సాధికారతను పెంచుతుందని తెలియజేశారు. గత ప్రభుత్వంలో విమర్శలు ఎదుర్కొన్న 'బతుకమ్మ చీరల' నాణ్యతకు భిన్నంగా, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలు సిరిసిల్ల నేత కార్మికుల చేత అత్యంత నాణ్యంగా తయారు చేయిస్తున్నామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.మహిళా స్వయం సహాయక బృందాలకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు 1000 బస్సులు వంటి వాటిని కేటాయించడంఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు ద్వారా మహిళా ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడం, దీనికోసం అమెజాన్ వంటి సంస్థలతో కూడా చర్చలు జరుపుతున్నామని తెలిపారు.మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకం అమలు గురించి మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరుతోనే ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గురించి మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్ , మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గుమ్మ కొండ రాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్న మండల ఉన్నతాధికారులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు**

**డోకూరు ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన తిక్కల సత్తమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం 3000 రూపాయలు గ్రామ నాయకుల ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి కృష్ణ, గ్రామ మాజీ ఎంపిటీసీ తిక్కల వెంకటయ్య, గ్రామ పెద్దలు చిన్నారి మోహన్ రెడ్డి, కాకి లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కృష్ణారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బోదాస్ పెంటయ్య వెంకట్ రెడ్డి, అంజయ్య శంకరయ్య , గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ రమేష్, శివ, గణేష్, శివ హరీష్ గణేష్, బాలకృష్ణ, పర్వతాలు ప్రశాంత్, మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## యువకుని రక్తదానం



**అగ్నిధారగోదావరిఖని టౌన్ నవంబర్: 22** గోదావరిఖని కి చెందిన కటుకు వినయ్ కుమార్ రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. నిత్యం రక్తహీనత బాధపడుతున్న, అత్యవసరంలో రక్తం అవసరం ఉన్నవారికి నేనున్నానంటూ వెంటనే హాజరై రక్తదానం చేసి దయ హృదయాన్ని చాటుకున్నాడు.రక్తదానంతో ప్రతి ఒక్కరికి ప్రయోజనం కలుగుతుందని పలువురికి వివరిస్తూ అందరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చక్కెర వ్యాధి గ్రస్తునికి రక్తదానం చేసి పలువురి మన్ననలు పొందారు.

# సిరిసిల్ల కార్మికులకు ఉపాధి మహిళలకు ఆత్మ గౌరవం

**ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత**

**అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం**

**మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల :** ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి పథకంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి దొరుకుతుందని, మహిళల ఆత్మ గౌరవానికి తోడ్పడుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇల్లంతకుంట రైతు వేదికలో "మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి" కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎస్ హెచ్ జీ ల నుంచి రుణాలు మంజూరు చేస్తుందని వెల్లడించారు.

## గ్రామీణ రహదారులకు మహర్దశ మంగంపల్లి అల్వాల రోడ్డు

**వనపర్తి :** పెద్దమందడి మండలంలోని పలు గ్రామీణ రహదారులకు మహర్దశ చేకూరింది. రూ. 5 కోట్ల రూపాయలతో పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామం నుంచి అల్వాల గ్రామం వరకు.రూ 5 కోట్ల రూపాయలతో గట్ల కానాపురం నుంచి అల్వాల క్రాస్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం పనులక ఈ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి భూమి పూజ చేశారు.ర్మాణం పనులక ఈ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామ గ్రామానికి పక్కా రోడ్ల నిర్మాణం జరుగుతుందని దీంతో గ్రామీణ రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి.. పరిరక్షణ యాత్ర...

**అగ్నిధారన్యూస్ జూలపల్లి** ములాయం సింగ్ యాదవ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని, పెద్దపల్లి జూలపల్లి రహదారి నాణ్యత పరిశీలన కోసం నిర్వహిస్తున్న "ప్రజా రహదారి పరిరక్షణ యాత్ర"ను శనివారం ఘనంగా ప్రారంభించారు. జూలపల్లి స్టేట్ హైవే సాధన సమితి ఆధ్వర్యంలో, జూలపల్లి మండలంలో ప్రజా రహదారి పరిరక్షణ యాత్రను తేది 22.11.2025 నుండి 29.11.2025 వరకు నిర్వహించనున్నట్లు తెలుపుతూ వెంకట్రావుపల్లి గ్రామంలో ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ హైవే సాధన సమితి కన్వీనర్ మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, ములయం సింగ్ యాదవ్ జయంతిని పురస్కరించుకొని ప్రజా రహదారి పరిరక్షణ యాత్రను వెంకట్రావుపల్లి గ్రామంలో ప్రారంభించుకోవడం శుభపరిణామం అన్నారు, గతంలో ఇదే రోజున 2022 సంవత్సరంలో వెంకట్రావుపల్లి గ్రామం గుండా డబల్ రోడ్డు నిర్మాణం జరగట్లేదని తెలిసిన వెంటనే పెద్దపల్లి అంబేద్కర్ విగ్రహం ఎదుట మండల ప్రజలతో ఆమరణ నిరాహార దీక్షకు దిగడం జరిగిందని అన్నారు. ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం పెద్దపల్లి నుండి జూలపల్లి వరకు ప్రభుత్వ నిధులతో జరుగుతున్న రహదారి పనుల నాణ్యత, ప్రమాణాలు, నిర్మాణ వేగం వంటి అంశాలను సర్వే చేయడం. రహదారి పనుల్లో అనుసరిస్తున్న ప్రమాణాలు ప్రజలకు ఎంతవరకు ప్రయోజనకరంగా ఉన్నాయా పరిశీలన ద్వారా తెలుసుకోవడం



కోసం సమితి ప్రతినిధులు గ్రామాలను సందర్శిస్తున్నారనీ తెలిపారు యాత్ర ప్రారంభోత్సవంలో భాగంగా, రహదారి నిర్మాణంపై గ్రామస్థుల నుండి ప్రత్యక్ష అభిప్రాయాల సేకరణ, పనుల్లో కనిపిస్తున్న లోపాలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఫిర్యాదుల నమోదు నాణ్యత నియంత్రణకు సంబంధించిన ప్రజా సూచనలు సేకరణ, ప్రజలందరూ యాత్రలో చురుకుగా పాల్గొని ప్రజా ఆస్తుల పరిరక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద స్వామి, రామ్మూర్తి, యాదగిరి, సందీప్, తిరుపతి, మల్లయ్యా మహేందర్, భూమయ్య, రాజయ్య, రాయమల్లు, నరేందర్, సత్తయ్య, లచ్చయ్య, నర్సయ్యా, తువ్వ శ్రీనివాస్, సధి, చిన్న సది, కనుకయ్య, రేషవేణి మల్లయ్య, ఐలయ్య, తిరుపతి, వెంకటేశం, ఓదెలు, గౌరయ్య, ఐలయ్య, మహంకాళి చంద్రయ్యా, జుట్టు



అంజయ్య, వడ్లకొండ దశరథం, శరత్, పసుపునూటి లక్ష్మణ్, కుణిరాజుల సంపత్, కాల్వ శ్రీనివాస్, కాల్వ తిరుపతి, వేల్పూరి సత్యనారాయణ రావు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని 62 మంది అభిప్రాయాలు చేపట్టారు.

# కొత్తపల్లి ప్రజల ఆదరణ మర్చిపోను

**కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం..**
**ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇళ్ల మంజూరు..**
**నూతన మహిళా సంఘ భవనానికి శ్రీకారం..**
**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రూ. 22 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నూతన మహిళా సంఘ భవనం ప్రారంభోత్సవం చేసి గ్రామంలో ఎంపికైన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..**

పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు చేపట్టారు. సమస్యలను తీర్చి దశలవారీగా ప్రగతిలోకి తీసుకెళ్తానన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మహిళకు ఉచిత బస్సు, 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, సన్న బియ్యం పంపిణీ, గ్యాస్ సబ్సిడీ మరియు ఇతర సంక్షేమాలను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కూడా ఇచ్చిన హామీ మేరకు అమలు



చేయడం జరుగుతుందని అన్నారు. కొత్తపల్లి గ్రామ ప్రజల ఆదరభిమానాలు నా రాజకీయ జీవితం మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన నుండి ఇప్పటివరకు ఎప్పుడు మర్చిపోలేను అన్నారు. ఎన్నికలు ఎన్నిసార్లు వచ్చినా అత్యధిక మెజార్టీని ఇచ్చి ఆశీర్వదించిన మీ ఆధార అభిమానాలు మర్చిపోలేను అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్ రావు, మాజీ సర్పంచ్ సిలారపు సత్యం, పెరక సంతోష్, కలవేన మహేందర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి సుకుర్, కెక్కర్ల సతీష్, ఎలబోతారం శంకర్, ఎంచర్ల తిరుమలేష్, దెబ్బేట



అనిల్ శ్రీనివాస్, కనుకుంట్ల సత్తయ్య , పెరక నాగరాజు, సిపిఐ నాయకులు బాలసాని క్రాంతి లెనిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జునువాల సంపత్, సబ్బు శ్రీనివాస్, విద్యాసాగర్ రెడ్డి, కుడుదుల ఓదెలు కలవేన కుమార్, ఈర వేణి రాజేందర్, బైరి సతీష్, చాట్ల నరేష్, సిలారపు సమ్మయ్య, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఆర్థిక స్వావలంబనే కాంగ్రెస్ లక్ష్యం

## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా చర్యలు.

**వనపర్తి :** గ్రామ గ్రామాన ఇందిరమ్మచీరల పంపిణీ కార్యక్రమం ఓం మేఘారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూరుతుందని, మహిళా ఆర్థిక స్వావలం బనను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలలో మహిళలను భాగస్వామ్యం చేస్తుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి జంగమయ్యపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పనులు చేపట్టిందన్నారు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు, ఆదర్శ పాఠశాలలో మహిళా అధ్యక్షురాలు, పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టడం, ఆర్టిసి బస్సుల కొనుగోలులో మహిళా సమాఖ్యల భాగస్వామ్యం, వడ్డీ లేని రుణాలు, విద్యార్థులకు వసతి మెస్ చార్జీల పెంపు లాంటి అనేక పథకాలను మహిళలకు ఉపయోగపడే విధంగా అనునిత్యం మహిళా అభ్యున్నతి కోసం ప్రభుత్వం పాటుపడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు .కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ క్రమంలోనే ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రం లోని కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు .సొంత కూతురికి, సొంత చెల్లెలికి విలువ



ఇవ్వకుండా మాట్లాడే ఎతీబ నాయకులు నేడు నీతులు వల్లించడం విడ్డూరమన్నారు. పదేళ్ల కాలంలో మహిళలను పట్టించుకోని పట్టించుకోని నాయకులు నేడు గ్రామాల్లో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై అబద్ధాలు ప్రచారం చేయడం హాస్యాస్పదమన్నారు .రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించి తనకు బలంగా నిలవాలని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి సులభం అవుతుందని ఎమ్మెల్యే అన్నారు .ఇతర పార్టీల అభ్యర్థులను గెలిపిస్తే వారు అభివృద్ధికి ఆటంకాలుగా మిగులుతారని ఏ ఒక్కరికి అవకాశం ఇవ్వకూడదని ఆయన సూచించారుకార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మాజీ జడ్పిటిసి లు వెంకటస్వామి, రమేష్ గౌడ్, వేణుగోపాల్, నాయకులు మణిగిల్ల తిరుపతి రెడ్డి, శ్రీశైలం యాదవ్, మహిళా సమాఖ్య సభ్యురాలు అధికారులు దళితులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నూతన వస్త్రాల అందించిన ఎమ్మెల్యే

**వనపర్తి :** పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామా తండాకు చెందిన ఉన్స్ వాత్ దేవి, ఉన్సా వత్ శంకరమ్మ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే వారికి నూతన వస్త్రాలను అందించి అభినందించారు. మంగంపల్లి గ్రామానికి చెందిన గుజ్జుల చెన్నమ్మ నూతన గృహప్రవేశానికి సైతం ఎమ్మెల్యే హాజరై నూతన వస్త్రాలను అందించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రతి మనిషి జీవితంలో సొంతింటి కల నెరవేర్చుకునేందుకు ఎన్నో ఇబ్బం దులు ఎదుర్కొంటాడని అలాంటి ఇబ్బందులను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ నిరుపే దల సొంతింటి కలను నెరవేర్చేందుకు రూ. ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణాలకు సంబంధించి దళారుల నమ్మి మోసపోకూడదని ఎవరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేకుండా మీకు రూ 5 లక్షల రూపాయల బిల్లును ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరుడు కామ్రేడ్ కు జోహార్లు

**భారతదేశంలో నిజాయితీపరుడు లేదా నిజమైన దేశభక్తుడు హిడ్మి**

**-అందుకో కామ్రేడ్స్ ప్రపంచ శ్రామికుల , పేదల అనాధల ఆదివాసుల జోహార్లు జోహార్లు !!**



అమరుడు కామ్రేడ్ హిడ్మి నిజాయితీకి ప్రూఫ్ గా తన ఇంటి నివాసమే నిదర్శనం ! 75 సంవత్సరాల కాలంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పార్టీ లు దేశాన్ని ఏలిన ఏలుతున్న జాతీయ ప్రాంతీయ పార్టీ ముఖ్యమంత్రుల నుండి ప్రధానమంత్రులను నిజాయితీ గల ఒక్క నాయకుడు ఉంటే చూపించండి వారికి మంచి వాటర్ తో సన్మానం చేద్దాం! కామ్రేడ హిడ్మి ఈ దేశ సంపద అడవి భూమి హక్కులు పేద ప్రజలకే చెందాలని విద్య వైద్యం దేశ ప్రజలకు ఉచితంగా అందించాలని తన కుటుంబాన్ని భారత నూతన ప్రజాస్వామిక ఉద్యమాల్లో భాగం చేశాడు , ఈ దేశం కోసం కుటుంబమే బలిదానంగా నిలిచింది కుటుంబమే కాదు ఊరిలో ఉన్న యువకులంతా ప్రజా గేరీల్లా ఆర్మీలో ఎప్పుడో చేరిపోయారు !

**అసలు దేశ భక్తులు ఎవరు. ?? దేశద్రోహులు ఎవరు ?**

పార్లమెంటరీ విధానంలో ప్రజల ఓట్లతో దొంగ ఓట్లతో దొంగ నోట్లతో అధికారంలోకి వచ్చి ఎకరం లేనివాడు వెయిల ఎకరాలు దొంగ చాటున దోచుకునే వాడు దేశ ద్రోహి అవుతాడు !మాయ మాటలు చెప్పి మతం పేరుతో అధికారంలోకి వచ్చి దేశ సంపద , ఖనిజాలు విదేశీ సామ్రాజ్యవాదులకు దోసి పెట్టేవాడు పచ్చి దేశ ద్రోహి అవుతాడు ! లక్షల కోట్లు డబ్బులు బ్యాంకుల నుండి రుణాలు తీసుకొని మొత్తం బాకీలు ఎగ నామం పెట్టినవాడు లేదా వాడికి సహకరించిన ప్రభుత్వాలు ప్రభుత్వం పెద్దలు దేశద్రోహులు అవుతారు ! అందుకే కామ్రేడ్ హిడ్మి ను నిజమైన ప్రజాస్వామ్యం వారిగా ఈ దేశం యువతరం గుర్తించాలి !ఈ దేశంలో 90% బ్యూరో క్రాడ్స్ భారత దోపిడి పాలకవర్గాల ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు వారి మాటలు ఎవరు నమ్మరు ! ఈ దేశంలో పోలీసులకు మావోయిస్టులు శత్రువులు కాదు !మావోయిస్టులకు పోలీసులు శత్రువులు కాదు వీరిద్దరికీ లేదా ప్రజలకు దోపిడి పాలకవర్గాలు శత్రువులుగా ముందుకొస్తున్నారు ఇది ఇరు వర్గాలు లోతుగా గమనించాలి !రెండు వైపులా వ్యవసాయ కూలీల పేద రైతుల పేద తల్లి తండ్రుల పిల్లలే చనిపోతున్నారు ! ఉద్యమాల మిత్రుడు దేవన్న..

## రోడ్డు ప్రమాదాలను నివారిస్తాం

**– అందరి సహకారంతో సురక్షిత ప్రయాణం అందించడానికి సిద్ధం**

**సీపీ అంబర్ కిషోర్ ఝా**



**అగ్నిధార గోదావరిఖని టౌన్ నవంబర్: 23**రోడ్డు ప్రమాద రహిత ప్రాంతం లక్ష్యంగా పోలీస్ శాఖ, అన్ని శాఖలను సమన్వయం చేసుకుని రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ వేంపల్లి – ముల్కల బ్రిడ్జ్, గుడిపేట వద్ద ఉన్న బ్రిడ్జ్, ఇతర ప్రాంతాలలో ఆర్ బి శాఖ, ఎక్సైజ్, ఆర్టీవో, హైవే ఇంజనీర్ అధికారులు వీరితో పాటు గ్రామ రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యుల సమన్వయంతో కలిసి పర్యటించి గతంలో ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం వాటిల్లిన 'బ్లాక్ స్పాట్' లను స్వయంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల సాంకేతిక కారణాలను విశ్లేషించి, తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఆయా చోట్ల ప్రమాదాలు పునరావృతం కాకుండా తగు సూచనలు చేశారు. బ్లాక్ స్పాట్ ల వద్ద స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్, రంబుల్ స్ట్రిక్స్, వేగనియంత్రణ సూచికలు, రాంగ్ రూట్లో వాహనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కమీషనరేట్ పరిధిలో తరుచూ ప్రమాదాలు జరిగే గుర్తించి రోడ్ సేఫ్టీ కమిటీ లు ఏర్పాటు చేసి, అన్ని శాఖ ల సమన్వయము తో ప్రమాదాలకు గల కారణాలు గుర్తించి వాటికీ నివారణ మార్గాలు చేస్తూ రోడ్ ప్రమాదాల సంఖ్య తాగించడం జరుగుతుంది. అతివేగంతో బాధ్యతరహిత్య ప్రయాణాల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల వలన ఎక్కువగా కుటుంబాలు విచ్చిన్నం అవుతున్నాయి. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని విద్యార్థులకు సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపరాదని, చలికాలంలో మంచు వల్ల రోడ్డు స్పష్టంగా కనిపించకపోవడం కూడా ప్రమాదాలకు ఒక కారణమని దానికి తగిన విధంగా జాగ్రత్తలు తీసుకొని నెమ్మదిగా ప్రయాణించాలని కోరారు. ప్రధాన రహదారి పై నిరంతర పెట్రోలింగ్ చేస్తూ రోడ్డుపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమం లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, సీఐ అశోక్ కుమార్, రోడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, మున్సిపల్ కమీషనర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేస్తున్నాను: కడియం శ్రీహరి



**వరంగల్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తున్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈ నెల 23వ తేదీలోపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని సభాపతి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన స్పందిస్తూ, తనకు నోటీసులు అందాయని తెలిపారు. అయితే, వివరణ ఇచ్చేందుకు మరికొంత సమయం కావాలని సభాపతిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని అన్నారు. సభాపతి ఇచ్చిన గడువులోగా వివరణ ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. సభాపతి తీసుకునే నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అధికార పార్టీతో కలిసి పనిచేస్తున్నందునే స్టేషన్ ఘనపూర్‌కు పెద్ద ఎత్తున అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఆయన వెల్లడించారు. తాను ఎవరికీ భయపడని వ్యక్తినని అన్నారు. ఒకవేళ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు వస్తే తాను తిరిగి పోటీ చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు తనను ఆశీర్వదిస్తారనే నమ్మకం తనకు ఉందని ఆయన వ్యాఖ్యానించారు.



## బుల్లితెర నుంచి యూట్యూబ్‌కి.. మళ్లీ ప్రేక్షకుల ముందుకి అమృతం సీరియల్

తెలుగు టీవీ చరిత్రలో ఐకానిక్‌గా నిలిచిన కామెడీ సిట్‌కామ్ 'అమృతం' ప్రసారమై ఇటీవలే 24 ఏండ్లు పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ సీరియల్‌ను మళ్లీ ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు నిర్వహాకులు. యూట్యూబ్ వేదికగా అమృతం అనే ఛానల్ పేరుతో ఈ సిట్‌కామ్‌ని రీమాస్టర్‌డ్ వెర్షన్‌లో అందుబాటులోకి తీసుకువస్తున్నారు. నవంబర్ 24 నుంచి ప్రతిరోజు రెండు ఎపిసోడ్‌లను యూట్యూబ్ వేదికగా వదలనున్నట్లు టీమ్ పంచుకుంది. ఇక ఈ సీరియల్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2001 నవంబర్ 18న జెమిని టీవీలో ప్రారంభమైన ఈ సిట్‌కామ్ 2007 నవంబర్ 18 వరకు విజయవంతంగా ప్రసారమైంది. ఆరు సంవత్సరాలలో దాదాపు 313 ఎపిసోడ్‌లతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. ప్రముఖ నిర్మాత, రచయిత గుణ్ణం గంగరాజు ఈ హాస్య ధారావాహికను సృష్టించి, నిర్మించగా.. అమృతం పాత్రలో శివాజీ రాజా, నరేష్, హర్షవర్ధన్ కాలానికి అనుగుణంగా నటించారు.



## ఓ అభిమాని నా గురించి ఓ పుస్తకం రాశాడు

రామ్‌పోతినేని, మహేష్ బాబు కాంబోలో రాబోతున్న లేటెస్ట్ మూవీ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. ఇందులో స్టార్ హీరో ఉపేంద్ర ప్రధాన పాత్రలో కనిపించబోతున్నాడు. ఇక ఆయన ఫ్యాన్‌గా ఈ సినిమయాలో రామ్ పోతినేని కనిపించబోతున్నట్లు టాక్. హీరోయిన్‌గా భాగ్యశ్రీబోర్సే నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్, టీజర్, ట్రైలర్ అన్ని ప్రేక్షకుల్లో మంచి రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. ఈ సినిమా నవంబర్ 27న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈ నేపథ్యంలో.. తాజాగా, ప్రమోషన్స్ జోరు పెంచిన ఉపేంద్ర తన అభిమానుల గురించి చెప్పారు. మీ జీవితంలో ఎదురైన పిచ్చి అభిమాని ఎవరైనా ఉన్నారా? అని యాంకర్ అడగ్గా.. దానికి ఉపేంద్ర సమాధానమిస్తూ.. 'నా జీవితంలో చాలామంది అభిమానులు ఉన్నారు. అందులో ఒకతను మురళి. నా సినిమాలన్నింటినీ పిచ్చిగా చూశాడు. తన పెళ్లికి కూడా రమ్మని పిలిస్తే.. పాతిక సంవత్సరాల క్రితం వెళ్లాను. నేను అది మాత్రమే ఆయన కోసం చేశాను. కానీ ఆయన నాకోసం ఇప్పటికీ ఏదో ఒకటి చేస్తూనే ఉంటాడు. నా పుట్టినరోజు వస్తే చాలు బ్యానర్లు కట్టి హడావిడి సృష్టిస్తాడు. అంతేకాకుండా వంద కిలోల పువ్వులు తీసుకొచ్చి పూలాభిషేకం చేస్తాడు. నేను ఏమైనా అంటే మీరు ఏమి మాట్లాడకండి.. సైలెంట్ కూర్చొండి ఇది మాకు పండగ అని అంటాడు. అలాగే ఒక అబ్బాయి నా గురించి పుస్తకం రాశాడు. నా ఏ సినిమా చూసి ఒక అబ్బాయి కంప్లీట్ డిప్రెషన్ నుంచి బయటకు వచ్చాడని చెప్పాడు. అంతేకాకుండా పదేళ్లపాటు ఎవ్వరితో మాట్లాడలేదట. ఇలాంటి వారు మంది ఉన్నారు. వారి ప్రేమను నేను ఏమ్ ఇచ్చి రుణం తీర్చుకోను" అని అన్నారు.

# చాంపియన్ నుంచి బిగ్ అప్డేట్

యంగ్ హీరో రోషన్, డైరెక్టర్ ప్రదీప్ అద్వైతం కాంబినేషన్‌లో వస్తున్న మూవీ 'చాంపియన్'. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతోన్న ఈ చిత్రం నుంచి తాజాగా అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఇందులో హీరోయిన్‌గా అనస్వర రాజన్ 'చంద్రకళ' పాత్రలో నటిస్తున్నట్లు టీమ్ ఇప్పటికే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇక తాజాగా అనస్వరకు సంబంధించిన మరో పోస్టర్ రిలీజ్ చేస్తూ.. ఆమె పాత్రకు సంబంధించిన స్పెషల్ గ్లింప్స్‌ను ఈనెల 22వ తేదీన రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ పోస్టర్‌లో హీరోయిన్ పల్లెటూరి అమ్మాయిల లంగావోణిలో కనిపిస్తుండగా.. చాంపియన్ చిత్రంలో ఆమె పాత్ర ఎలా ఉండబోతుందో అనే క్యూరియాసిటీ నెటిజనులలో నెలకొంది. కాగా.. జీ స్టూడియోస్, స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే వచ్చిన అప్డేట్స్ ఆకట్టుకోగా.. సినిమాపై భారీ హైప్ క్రియేట్ అయింది. ఇక చాంపియన్ చిత్రం క్రిస్మస్ స్పెషల్‌గా డిసెంబర్ 25న థియేటర్స్‌లో విడుదల కానుంది.





# ఆ సినిమాతో నన్ను ఓ నటిగా చూశారు.. రాశీఖన్నా కామెంట్స్ వైరల్

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని ముద్దుగుమ్మ రాశీఖన్నా (%=ఝుంప్తుఅఱ ఖప్తుఅఖు%). తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేకంగా ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. ఓ వైపు స్టార్ యాక్టర్లు, మరోవైపు యంగ్ హీరోలతో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ వన్ ఆఫ్ ది మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్‌లో కీలక పాత్రలో నటిస్తోంది. ఇటీవలే తెలుసు కదా సినిమాలో మెరిసిన ఈ బ్యూటీ తన యాక్టింగ్‌తో అదరగొట్టేసింది. తాజాగా ఈ చిన్నది ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణం గురించి పలు ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది. కొన్ని సినిమాలు ప్రేక్షకులు తనను చూసే, గుర్తించే విధానం మార్చేశాయని చెప్పింది. మద్రాస్ కేఫ్ జనాలు నన్ను ఓ యాక్టర్‌గా గుర్తించేలా చేసింది. కానీ ఈ మూవీ తర్వాత నేను అన్నీ కమర్షియల్ సినిమాలు చేశా. అయితే తొలిప్రేమ సినిమా నాకు పాజిటివ్ టర్న్(అనుకూలమైన మలుపు) అందించి.. జనాలు నాలోని టాలెంట్‌ను మరోసారి గుర్తించేలా చేసింది. తొలిప్రేమ చాలా మార్చేసింది. ఈ సినిమాతో జనాలు కేవలం నన్ను కమర్షియల్ ముఖంగా మాత్రమే చూడకుండా ఓ నటిగా చూడటం మొదలుపెట్టారంటూ చెప్పుకొచ్చింది. తొలిప్రేమ తనలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచేసిందని.. తెలుగులో క్యారెక్టర్ ఓరియెంటెడ్ రోల్స్‌లో నటించేలా ఉత్సాహాన్ని నింపిందని చెప్పింది. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## టాలీవుడ్ హీరో మంచు మనోజ్ కొత్త ప్రయాణం 'మోహన రాగ మ్యూజిక్' లాంచ్

టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ తన కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ఆరంభించారు. ఈసారి సినీ సెట్‌లో కాదు%ొా% సంగీత ప్రపంచంలోకి అడుగుపెట్టారు. ఆయన కొత్త మ్యూజిక్ లేబుల్ 'మోహన రాగ మ్యూజిక్' శనివారం అధికారికంగా లాంచ్ అయింది. చాలా ఏళ్లుగా తన మనసులో దాగి ఉన్న ఈ కల నేడు నెరవేరిందని మనోజ్ భావోద్వేగంగా వెల్లడించారు. ట్విటర్‌లో 'మోహన రాగ మ్యూజిక్' పేరుతో ఓ సరికొత్త సంగీత సంస్థను ప్రారంభించబోతున్నట్టు చెప్పుకొచ్చారు మంచు మనోజ్. మ్యూజిక్ అంటే తనకు ఎంతో ఇష్టమని%ొా% ఈ సంస్థ ద్వారా న్యూ యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహించనున్నట్లు చెప్పుకొచ్చాడు. 'లోకల్ హార్ట్స్, గ్లోబల్ బీట్' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. సంగీతం ఎల్లప్పుడూ నా ఎస్కేప్. నా ఎక్స్‌ప్రెషన్, నా నిజం. ఈ రోజు ఆ జర్నీ డెవలప్ అవుతోంది. నా కొత్త ప్రపంచ మ్యూజిక్ వెంచర్ ఇంట్రడ్యూస్ చేస్తున్నాను. మోహన రాగ మ్యూజిక్%ొా% యంగ్ టాలెంట్, కరేజ్, నిర్భయమైన సృజనాత్మక కోసం నిర్మించాం అని మంచు మనోజ్ స్పష్టం చేశాడు. నటుడిగా ఎన్నో సినిమాల్లో తనకంటూ ప్రత్యేకమైన మార్క్ సంపాదించిన మనోజ్, సంగీతంపై కూడా మంచి పట్టు ఉన్న సంగతి చాలా మందికి తెలియదు. పోటుగాడు సినిమాలో "ప్యార్ మే పడిపోయా" పాటను స్వయంగా పాడారు. కరోనా సమయంలో విడుదల చేసిన "అంతా బాగుంటాంద్రా" పాటకు విపరీతమైన స్పందన వచ్చింది అంతేకాదు పిస్తా పిస్తా, ఎన్నో ఎన్నో, ప్రాణం పోయే బాధ వంటి పాటలకు లిరిక్స్ కూడా రాశారు. అతని స్వరంలో ఉండే సహజమైన ఎమోషన్, సంగీతాన్ని వ్యక్తీకరించే తీరు ప్రత్యేకమని ఆయన అభిమానులు అప్పుడప్పుడూ చెబుతుంటారు. మనోజ్ తండ్రి డాక్టర్ మంచు మోహన్ బాబు, అన్న మంచు విష్ణు, అక్క లక్ష్మీ మంచు సినిమాలకు సంగీతం, యాక్షన్ విభాగాల్లో కూడా పనిచేసిన విషయాన్ని మనోజ్ గుర్తుచేశారు. హాలీవుడ్ చిత్రం కోసం సంగీత దర్శకుడు అచ్చు రాజమణితో కలిసి పనిచేయడం ఆయనకు మరో పెద్ద మైలురాయి.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com